

2లో

## శుభాల మాసం..కార్తీక మాసం...

కాళేశ్వరంలో కొనసాగుతున్న కార్తీక సందడి..

గోదారి మాతకు పూజలు చేసి సైకత లింగాలను వదిలిన భక్తజనం

సాముహిక అభిషేక పూజల కొరకు బారులు తీరిన భక్తులు..

ఆదివారం సెలవు దినంతో పెరిగిన భక్తుల తాకిడి




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 10 నవంబర్ 2025 16 పేజీలు


- రాముడి అండతో అక్రమ పట్టాలకు తెరలేపిన రెవిన్యూ అధికారులు
- పూరేడుపల్లి రెవిన్యూ పరిధిలో కబ్జా దారుల కథలు
- నకిలీ ధ్రువపత్రాలతో బై నెంబర్ల బడా స్కెచ్.. రెవిన్యూ శాఖలో చక్రం తిప్పిన భానుతేజ.. భానుతేజ ఫేక్ డాక్యుమెంట్స్‌కి సృష్టికర్త ఎవరు...?
- ఈ అక్రమాలకి బీజంలో అధికారుల పాత్ర ఎంత..?
- రెవెన్యూ శాఖ స్పందన తీరు పలు అనుమానాలకు తావు
- రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు దృష్టి సారిస్తే మరిన్ని వెలుగులోకి

రెవిన్యూ శాఖలో కొంత మంది అధికారులు తీరు కంచె చేను మేసిన తీరును తలపిస్తోంది. ఏళ్లుగా రెవిన్యూ శాఖలో పాతుకపోయిన అధికారులు అక్రమ దందాకు పాల్పడుతుంటే.. ఈ మధ్యకాలంలో డైరెక్ట్‌గా డిప్యూటీ తహసీల్దార్ హోదాలో వచ్చిన కొందరు అధికారులు మీ కంటే మేము తక్కువేమి కాదు అన్న రీతిలో వీరి దందా పెచ్చు మీరిపోతుంది.రెవిన్యూ శాఖలో కొంత మంది డిప్యూటీ తహసీల్దార్‌లు అవినీతి అక్రమ పట్టాల ముఠాతో అంట కాగుతూ.. తప్పుడు పట్టాలు సృష్టించి సొమ్ము చేసుకుంటున్నారు. రెవిన్యూ శాఖను ఆ అధికారులు బంగారు గనిలా భావిస్తూ.. దర్జాగా జేబులు నింపుకుంటున్నారు. అమాయక ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని లక్షల రూపాయలు దోచుకుంటున్నారు.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త



# అక్రమ పట్టాల దందా..

## గుట్టు రట్టు అయ్యేనా?

2లో

# కిడ్నాప్ కలకలం కామెడీనట..!

- వరంగల్ కరీమాబాద్‌లో కిడ్నాప్ కలకలం
- అంతా ఉత్తదే అంటున్న వరంగల్ పోలీసులు
- బ్లూ కార్ ఎవరిది కారులో వచ్చింది ఎవరూ
- సరదాగా కిడ్నాప్ పై సర్వత్ర చర్చ నీయాంశం



2లో

**వరంగల్ క్రైం ప్రభాతవార్త :** సరదాగ కారులో షికారుకోసం వచ్చి నలుగురు పిల్లలను కిడ్నాప్ చేసే ప్రయత్నం చేశారట. నలుగురు పిల్లలను కారులో ఎక్కించుకుని నాలుగు రౌండ్లు వేసి ముగ్గురిని దింపి ఒక్కడినే తీసుకెళ్లే ప్రయత్నం చేసారట. ఖరీదైన కారులో పని కట్టుకుని గ్రౌండ్ లోకి ఏం చేయాలాని వచ్చారు ఏం చేసారో తెలియదట. సరదాగా అయితే నలుగురిని ఎక్కించుకుని నాలుగు రౌండ్లు వేయక ఒక్కడినే ఊరు బయట వరకు ఎందుకు తీసుకెళ్లారో అర్థం కావడం లేదట. నిందితుణ్ణి ఎక్కడ అదుపులోకి తీసుకున్నారు ఎవరు చెప్పారు బాలున్ని ప్రభుత్వం హాస్పత్రికి ఎందుకు తీసుకెళ్లారు ఎవరికీ అర్థం కావడం లేదట. శనివారం సాయంకాలం పిల్లల కిడ్నాప్ తతంగంపై పోలీసులకు నగర ప్రజలకు అవగాహన లోపంతో జరుగుతున్న రాద్ధాంతమట.



2లో

# పాలిటిక్స్ పక్కా చేస్తా..

### ఆడబిడ్డలు రాజకీయం చేస్తే ఎలా ఉంటుందో చూపిస్తా.. కల్వకుంట్ల కవిత ప్రెస్ మీట్

**హన్మకొండ టౌన్, ప్రభాతవార్త :** పాలిటిక్స్ పక్కా చేస్తా. ఆడబిడ్డలు రాజకీయం చేస్తే ఎలా ఉంటుందో చూపిస్తాకానీ దానికి ఇంకా సమయం ఉంది. ఇప్పుడు ప్రజల సమస్యలపైనే పోరాటం అన్నారు జాగృతి అధ్యక్షు రాలు కల్వకుంట్ల కవిత.లాస్ట్ ఇయర్ మాత్రమే రాజకీయాలు చేయాలి. మిగతా నాలుగేళ్లు అభివృద్ధి జరగాలిపాలక పక్షం, ప్రతిపక్షం పనిచేయటం లేదు. ప్రభుత్వాన్ని అడిగే పని జాగృతి చేస్తోందికేసీఆర్ తండ్రిగా పిలిస్తే వెళ్తాను. రాజకీయంగా వెళ్లే పరిస్థితి ఇక లేదుబీఆర్ఎస్ లో నన్ను ప్రోటోకాల్ పేరుతో నిజామాబాద్ కే కట్టడి చేశారుటీచర్ ను ట్రాన్స్ ఫర్ చేసుకునే పరిస్థితి లేకుండే. ఇంక అవినీతి ఎక్కడ చేస్తాను?వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవనాన్ని రూ.11 వందల కోట్ల నుంచి రూ.17 వందల కోట్లకు పెంచారుఒక బినామీ కంపెనీకి పనులు ఇచ్చారు.

# జాగృతి జనం బాపాలిటిక్స్ పక్కా చేస్తా

### ఆడబిడ్డలు రాజకీయం చేస్తే ఎలా ఉంటుందో చూపిస్తా

### జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రెస్ మీట్

హన్మకొండ టౌన్, ప్రభాతవార్త : పాలిటిక్స్ పక్కా చేస్తా. ఆడబిడ్డలు రాజకీయం చేస్తే ఎలా ఉంటుందో చూపిస్తాకానీ దానికి ఇంకా సమయం ఉంది. ఇప్పుడు ప్రజల సమస్యలపైనే పోరాటం అన్నారు జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత.లాస్ట్ ఇయర్ మాత్రమే రాజకీయాలు చేయాలి. మిగతా నాలుగేళ్లు అభివృద్ధి జరగాలిపాలక పక్షం, ప్రతిపక్షం పనిచేయటం లేదు. ప్రభుత్వాన్ని అడిగే పని జాగృతి చేస్తోందికేసీఆర్ తండ్రిగా పిలిస్తే వెళ్తాను. రాజకీయంగా వెళ్లే పరిస్థితి ఇక లేదుబీఆర్ఎస్ లో నన్ను ప్రోటోకాల్ పేరుతో నిజామాబాద్ కే కట్టడి చేశారుటీచర్ ను ట్రాన్స్ ఫర్ చేసుకునే పరిస్థితి లేకుండే. ఇంక అవినీతి ఎక్కడ చేస్తాను?వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవనాన్ని రూ.11 వందల కోట్ల నుంచి రూ.17 వందల కోట్లకు పెంచారుఒక బినామీ కంపెనీకి పనులు ఇచ్చారు. అది హరీష్ రావు బినామీ కంపెనీదానిపై విజిలెన్స్ విచారణ వేసిన ప్రభుత్వం ఎందుకు నివేదిక తెప్పించుకొని చర్యలు తీసుకోవటం లేదు? తెచ్చుకున్న తెలంగాణ కొందరి తెలంగాణ కాకుండా అందరి తెలంగాణ కావాలి. అసమానతలు లేని తెలంగాణ కావాలన్నదే నా లక్ష్యం. విద్య, వైద్యం విషయంలో తెలంగాణ ప్రజలు గుండె మీద చేయి వేసుకొని నిద్ర పోయే పరిస్థితి ఉండాలి. మహిళలు, విద్యార్థులు, యువతకు రాజకీయాల్లో అవకాశాలు రావాలి. స్టూడెంట్ యూనియన్ ఎన్నికలు మళ్లీ మొదలు పెట్టాలి. అలాంటప్పుడే కొత్త నాయకత్వం వస్తుంది. లేదంటే పొలిటిషియన్ పిల్లలు, వాళ్ల చుట్టాలే రాజకీయాల్లోకి వస్తున్నారు. కొత్త నాయకత్వానికి అవకాశం ఇవ్వాలి. నాలో ప్రశ్నించే తత్వం మారలేదు. ఇవ్వాళ రాష్ట్రంలో పాలక పక్షం, ప్రతిపక్షం జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిజీగా ఉంది. ప్రజల తరఫున అడిగేటోళ్లు లేరు. అందుకు మేము ఆ పని చేస్తున్నాం. జూబ్లీహిల్స్ చిన్న ఎన్నిక. ఈ ఎన్నికల్లో



మాకు ఏ స్టాండ్ లేదు. బీసీ ల విషయంలో మా కమిట్ మెంట్ కొనసాగుతుంది. బీసీలకు చట్ట సభల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలుగా అవకాశం రావాలన్నదే నా లక్ష్యం. స్థానిక ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు మొదటి అడుగు, మాత్రమే. 20 ఏళ్లు బీఆర్ఎస్ లో పనిచేస్తే నన్ను అవమానకరంగా బయటకు పంపించారు. కనీసం నాకు షోకాజ్ నోటీసు కూడా ఇవ్వలేదు. నేను తెలంగాణ బిడ్డనే. ఆకలినైనా తట్టుకుంటా. అవమానాన్ని మాత్రం తట్టుకోను. కేసీఆర్ తండ్రిగా పిలిస్తే వెళ్తాను. కానీ పొలిటకల్ గా మాత్రం వెళ్లను. పొలిటికల్ పిలిస్తే వెళ్లే పరిస్థితి దాటి పోయింది. పొలిటికల్ గా బీఆర్ఎస్ తో నాకు ఎలాంటి సంబంధం లేదు. విప్లవాత్మక మార్పు జరిగినప్పుడు కొంతమంది నష్టం జరగవచ్చు. నన్ను బీఆర్ఎస్ సస్పెండ్ చేసిన తర్వాత ప్రజల కోసం పనిచేయాలని నిర్ణయించుకున్నాను. నేను ఇప్పుడే రాజకీయం చేయాలనుకోవటం లేదు. సమస్యలపైనే పోరాటం చేస్తాను. లాస్ట్ ఇయర్ రాజకీయం చేస్తాం. ఆడపిల్లలు రాజకీయం చేస్తే ఎలా ఉంటుందో అప్పుడు చూపిస్తా. పాలిటిక్స్ పక్కా చేస్తా. ఆడబిడ్డలు రాజకీయం చేస్తే ఎలా ఉంటుందో చూపిస్తా.కానీ దానికి ఇంకా సమయం ఉంది. ఇప్పుడు ప్రజల సమస్యలపైనే పోరాటం. తెలంగాణ ఉద్యమంలో వరంగల్ జిల్లా పాత్ర మరవలేనిది. ఉద్యమానికి ఎంతో స్ఫూర్తినిచ్చిన జిల్లా. వరంగల్ అనగానే నాకు ప్రొఫెసర్ జయశంకర్ సార్ గుర్తుకు వస్తారు.

# అక్రమ పట్టాల దందా..

మొదటిపేజీ తరువాయి

ఈ అక్రమ పట్టాల దందా అంత కొందరు డిప్యూటీ తహసీల్దార్‌ల కనుసన్నల్లో జరుగు తోందని తెలుస్తోంది. గత తహసీల్దార్‌లు చేసిన అక్రమ పట్టాల వ్యవహారంలో.. నేడు ఆయా మండలాల్లో విధులు నిర్వర్తిస్తున్న కొందరు డిప్యూటీ తహసీల్దార్‌ల పాపం పాత్ర లేకపోలేదు అనేది నగ్న సత్యం. ఏజెన్సీ మండలాలు వెంకటాపురం, వాజేడు, ఏటూర్ నాగారం, మంగపేట, తాడ్వాయి, కన్నాయిగూడెం లలో రెవిన్యూ చట్టాలకు, ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా అక్రమ పట్టాలు చేసినట్లు, చేస్తున్నట్లు ఆదివాసీ సంఘాలు తీవ్రంగా ఆరోపిస్తున్నాయి. కొందరు అవినీతి రెవిన్యూ అధికారులు ఎంత అయిన దోచుకోవచ్చు.. దొరికితే ఇంకో చోటుకు మారుస్తారు తప్ప ఇంకేం చేస్తారు అనే పంథాలో దందా సాగిస్తున్నారు. ఒక వైపు రాష్ట్రం లో ప్రతి రోజు అవినీతి నిరోధక శాఖ దాడుల్లో అధికారులు పట్టు పడుతున్నా పట్టించు కోలేని స్థితిలో అవినీతి అధికారులు ఉండడం శోచనీయం. ఈ అవినీతి అధికారులు చేసిన అక్రమ పట్టాలపై ప్రభాత వార్త అందిస్తున్న ప్రత్యేక కథనం..

### అక్రమ పట్టాల ముఠాతో అంట కాగుతున్న రెవిన్యూ అధికారులు.

ఏజెన్సీ ప్రాంత చట్టాలకు,రెవిన్యూ చట్టాలకు విరుద్ధంగా ఫేక్ డాక్యుమెంట్స్ సృష్టించి అక్రమంగా పట్టా చేసినట్లు రెవిన్యూ శాఖ అధికారుల తీరు చూస్తే తెలుస్తుంది.రెవిన్యూ అధికారులు చేసిన అక్రమలీలలు ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయి.గత తహసీల్దార్ లు రెవిన్యూ చట్టాలకు విరుద్ధంగా చేసిన అక్రమ పట్టాలను.. ప్రస్తుత అధికారులు దాచి పెట్టి సక్రమం చేయాలనీ చూస్తున్నట్లు తెలుస్తోంది. రెవెన్యూ శాఖలో గత కొంతకాలంగా నివురు కప్పిన నిప్పులా ఉన్న ఈ అక్రమ పట్టాలు వ్యవహారం జిల్లాలో తీవ్ర అలజడి రేపుతోంది.అడ్డదారిలో పట్టా పొందిన అక్రమ పట్టాదారులు ప్రస్తుత రెవిన్యూ అధికారులతో ఏమి అవుతుంది ఏమి కాదు అనే చర్చ చేసినట్లు తెలుస్తోంది ...నేను చూసుకుంటా అంటున్నట్లు ఆ రెవిన్యూ కార్యాలయంలో ఆ అధికారి తీరు ఆశ్చర్యానికి గురి చేస్తోంది. అక్రమ పద్ధతిలో నకిలీ ధ్రువపత్రాల తయారీలో సిద్ధహస్తులతో చేతులు కలిపి రెవిన్యూ శాఖలో అక్రమ తేజం చక్రం తిప్పినట్టు ఆ శాఖలోనే గత కొంతకాలంగా గుసగుసలు వినిపిస్తున్నాయి.క్రయ విక్రయాలకు వీలులేని ఏజెన్సీలో భూములని గద్దల్లా కొందరు తన్నుకుపోయి అడ్డదారుల్లో అక్రమంగా పట్టాలు చేస్తున్నారు.ఈ ముఠా సభ్యులతో గత రెవిన్యూ అధికారులు కుమ్మక్కై పూరేడుపల్లి రెవెన్యూ పరిధిలో అక్రమ పట్టాలు చేసినట్లు తెలుస్తోంది. మంగపేట మండలంలో అనేక అక్రమ పట్టాల వ్యవహారం ప్రస్తుత అధికారులు ఉన్నపుడే జరిగినట్టు ఆదివాసీ సంఘాలు ఆరోపిస్తున్నాయి.. పూరేడుపల్లి రెవిన్యూ గ్రామంలో ఆ అక్రమ పట్టా...రెవిన్యూ చట్టాలకు విరుద్ధమే.పూరేడుపల్లి రెవిన్యూ పరిధిలో భానుతేజ పొందిన పట్టా రెవిన్యూ చట్టాలకు విరుద్ధమేనని తెలుస్తోంది.బతికి ఉన్న వ్యక్తులను చనిపోయినట్టు తప్పుడు రికార్డులు సృష్టించి అక్రమంగా అనేక పట్టాలు చేసినట్టు బహిరంగంగానే చర్చ జరుగుతోంది.జిల్లాలోని అన్ని మండలాల్లో రెవిన్యూ చట్టాలను గత తహసీల్దార్ లు,ప్రస్తుత డిప్యూటీ తహసీల్దార్ లు పైసల కోసం పాతర వేస్తున్నారు. ఏజెన్సీ మండలాలు వెంకటాపురం, వాజేడు, మంగపేట, ఏటూరునాగారంలో ఫేక్ డాక్యుమెంట్స్ సృష్టి కర్తలు రెవిన్యూ కార్యాలయం ఆ చిన్న బాస్ లే అనే ఆరోపణలు వినబడుతున్నాయి.కొందరి అవినీతి అధికారుల తీరుతో ఏటూరునాగారం,మంగపేట,వాజేడు ,వెంకటాపురం మండలాల్లో ఏజెన్సీ భూములు కనుమరుగవుతున్నాయి. వాజేడు, వెంకటాపురం మండలాల్లో ఒకే ఇంటి పేరు ఉంటే చాలు అంటూ సక్సేషన్ పేరుతో 1/ 70 చట్టానికి,రెవిన్యూ చట్టాలకు తూట్లు పొడుస్తూ అక్రమ పట్టాలు చేస్తున్నారు.ఈ మండలాల్లో అనుమతులు లేకుండానే వందల సంఖ్యలో గిరిజనేతరులకు అక్రమ పద్ధతిలో (పార్టిషన్) భూ బదలాయింపు చేసినట్లు ఆదివాసీ సంఘాలు మండిపడుతున్నాయి. దీనికి వ్యతిరేకం గా ఆదివాసీ సంఘాలు ఉద్యమ కార్యాచరణ రూపొందించ బోతునట్లు ప్రభాత వార్తకు తెలిపారు. ఈ అక్రమాలు అన్నిటికీ రెవిన్యూ శాఖలోని కొందరు అధికారులు సహకారంతో భాను చక్రం తిప్పుతున్నట్లు తెలుస్తోంది. జిల్లా కలెక్టర్ మంగపేట,వెంకటాపురం,వాజేడు మండలాల్లో అక్రమ పట్టాల పై సమగ్ర విచారణ చేసి ఈ అవినీతి అధికారుల అవినీతి లీలలు గుట్టు రట్టు చేయాలనీ ఆదివాసీ సంఘాలు కోరుతున్నాయి.

# శుభాల మాసం..కార్తీక మాసం...

### -కాళేశ్వరంలో కొనసాగుతున్న కార్తీక సందడి..

### -గోదారి మాతకు పూజలు చేసి సైకత లింగాలను వదిలిన భక్తజనం

### -సామూహిక అభిషేక పూజల కొరకు బారులు తీరిన భక్తులు..

### -ఆదివారం సెలవు దినంతో పెరిగిన భక్తుల తాకిడి

### -ఆలయానికి రూ.5,73,000/- ఆదాయం

మహదేవపూర్, నవంబర్ 9, ప్రభాతవార్త : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. త్రివేణితీరంలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి గోదారి మాతకు పూజలు చేసి పసుపు కుంకుమలతో అరటిదొప్పల్లో దీపాలను వదిలారు. గోదావరి ఇసుకతో సైకత లింగాలను తయారుచేసి పూజించారు. అనంతరం ఆలయంలో స్వామివారికి అభిషేక పూజలు చేశారు. శ్రీ శుభానంద దేవి అమ్మవారి ఆలయంలో మహిళలు కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అర్చకులకు దీపదానం చేశారు. ఉసిరి చెట్టు వద్ద ప్రదక్షిణలు చేసి లక్ష వత్తుల దీపాలు వెలిగించారు. సామూహిక అభిషేక పూజల కొరకు ఆలయంలోని ప్రధాన మండపం వద్ద భక్తులు బారులు తీరారు. ఆలయ అధికారులు భక్తులకు ఉచిత త్రాగునీరు అందించారు. ఆదివారం కావడంతో త్రివేణితీరం, ఆలయ పరిసర ప్రాంతాలు భక్తులతో సందడిగా కనిపించింది. సుమారు 40వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు అంచనా వేశారు. ఆదివారం ఆలయానికి వివిధ పూజలు, లడ్డు ప్రసాదాల ద్వారా రూ.5,73,000/- ఆదాయం సమకూరినట్లు అధికారులు వెల్లడించారు.





# కిడ్నాప్ కలకలం కామెడీనట

### వరంగల్ కరీమాబాద్‌లో కిడ్నాప్ కలకలం

### అంతా ఉత్తదే అంటున్న వరంగల్ పోలీసులు

### బ్లూ కార్ ఎవరిది కారులో వచ్చింది ఎవరూ

### సరదాగా కిడ్నాప్ పై సర్వత్ర చర్చ నీయాంశం

**వరంగల్ క్రైం నవంబర్ 9 ప్రభాతవార్త :** సరదాగ కారులో షికారుకోసం వచ్చి నలుగురు పిల్లలను కిడ్నాప్ చేసే ప్రయత్నం చేశారట. నలుగురు పిల్లలను కారులో ఎక్కించుకుని నాలుగు రౌండ్లు వేసి ముగ్గురిని దింపి ఒక్కడినే తీసుకెళ్లే ప్రయత్నం చేసారట. ఖరీదైన కారులో పని కట్టుకుని గ్రౌండ్ లోకి ఏం చేయాలాని వచ్చారు ఏం చేసారో తెలియదట. సరదాగా అయితే నలుగురిని ఎక్కించుకుని నాలుగు రౌండ్లు వేయక ఒక్కడినే ఊరు బయట వరకు ఎందుకు తీసుకెళ్లారో అర్థం కావడం లేదట. నిందితుణ్ణి ఎక్కడ అదుపులోకి తీసుకున్నారు ఎవరు చెప్పారు బాలున్ని ప్రభుత్వం హాస్పత్రికి ఎందుకు తీసుకెళ్లారు ఎవరికీ అర్ధంకావడం లేదట. శనివారం సాయంకాలం పిల్లల కిడ్నాప్ తతంగంపై పోలీసులకు నగర ప్రజలకు అవగాహన లోపంతో జరుగుతున్న రాద్ధాంతమట.

### ఎలా జరిగింది

శనివారం మద్యాహ్నం మూడు గంటల సమయంలో కరీమాబాద్ రామస్వామి గ్రౌండ్ లోకి గుర్తు తెలియని వ్యక్తులు బ్లూకలర్ కారులో వచ్చినట్టు స్థానికులు చెబుతున్నారు. గ్రౌండ్ లో క్రికెట్ ఆడుతున్న నాల్గవ తరగతి చదువుతున్న ఆరుగురు విద్యార్థుల దగ్గరకు కారులో వచ్చిన వ్యక్తులు పరిచయాలు పెంచుకున్నారు. కారులో ట్రిప్పులు కొట్టాడానికి నమ్మించి ట్రయల్ వేశారు. గ్రౌండ్లో మొదట రెండు రౌండ్లు కొట్టిన తర్వాత ఒక్కొక్కరిగా కారులోకి ఎక్కించుకుని గ్రౌండ్ బయట వరకు రౌండ్లు వేశారు. అలా నమ్మిన తర్వాత వాళ్లకు కావాల్సిన బాలున్ని ఎంచుకుని ఉర్సు గుట్టవరకు తీసుకెళ్లగా గ్యాంగ్ లో ఒక్కరు స్థానికుడిగా గుర్తించిన బాదిత బాలుడు అరవడం మొదలు పెట్టాడు. కంగారులో భయ బ్రాంతులకు గురైన కిడ్నాపర్స్ బాలున్ని వదిలేసి పారిపోయినట్లు భాదిత బాలుడు తెలిపిన సమాచారం.

### ఏం జరిగింది



సరదాగ కారులో ఎక్కించుకుని కిడ్నాప్ ఆడిన ఘటనలో గ్రౌండ్ వరకే పరిమితం కావచ్చు కానీ ఒక్కడినే ఎందుకు ఉర్సు గుట్టవరకు తీసుకెల్లారు అన్నది ప్రశ్నార్థకంగా మారింది. సరదాగ తీసుకెళ్తే వీపులో సూది ఇచ్చాడని బాలుడు చెప్పిన మాటలు కిడ్నాప్ నిజమేనా అనే కోణంలో ఆలోచింప చేస్తోందని కొందరు వాదిస్తున్నారు. ఫోన్ లో ముఠా సభ్యులు మాట్లాడిన సంబాషనలో కిడ్ని ప్రస్తావన వచ్చినట్లు చెపుతున్న బాలుడి మాటలు పరిగణలోకి తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. బాదితులు మీడియాకు సమాచారం ఇవ్వడంతో మీడియా మిత్రుల సమాచారంతో మిల్స్ కాలనీ పోలీసులు రంగప్రవేశం చేసి నిందితుణ్ణి అదుపులోకి తీసుకున్నారు.ఎందుకు జరిగిందికిడ్నాప్ కోణాలు అన్నియు సరదాగా పరిచయలతో మొదలు అవుతాయిని గత ఆనుభవాలు చెబుతున్నాయని సామజిక వేత్తలు మేధావులు చెబుతున్న మాట. పిల్లవాడికి వీపులో ఎదో కుచ్చారని కారులో ఫోన్ సంభాషనలో భాగంగా ఎదో ప్రమాదం పొంచి ఉందని తన బాబుకు ప్రాణహాని ఉన్నట్టు బాలుని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పోలీసులు మాత్రం సరదాగ పిల్లలను ఆడించే ప్రక్రియలో భాగమేనని సదరు వ్యక్తులు తెలిపినట్లు లైట్ తీసుకోవడం ఎంటని కాలనీ వాసులు భాదిత కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫ్రాంక్లిన్ వీడియోల పేరుతో మైనర్లను వాడుకున్న,ఆ ఆలోచనకు వచ్చిన ఖచ్చితంగా శిక్ష అర్హులు అవుతారని రాష్ట్ర పోలీస్ శాఖ ఆదేశాలు ఉన్నాయని గుర్తు చేస్తున్నారు. ఇదే విషయంపై రాష్ట్ర పోలీస్ శాఖ గతంలో స్టేట్ మెంట్ కూడా ఇచ్చిన సందర్బాలు ఉన్నాయని చెబుతున్నారు. ఈ ఘటనపై వరంగల్ పోలీసులు లైట్ తీసుకుంటారా లేకా సమగ్ర విచారణ చేపట్టి రాష్ట్ర పోలీస్ ఆదేశాను సారం చర్యలు తీసుకుంటారా అనేది వేచి చూడాలి.

# భారతదేశ ఆర్థికాభివృద్ధికి వ్యవసాయమే పునాది,

## దేశాభివృద్ధికి రైతులు వెన్నెముక.

*గీసుకొండ నవంబర్ 9 (ప్రభాతవార్త).*

భారతదేశ ఆర్థిక అభివృద్ధికి 90శాతం వ్యవసాయమే పునాదిగా ముందుకు సాగుతుంది. తద్వారానే భారతదేశానికి వెన్నుముక రైతులే అని నాటి నుండి నేటి వరకు మేధావులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రతి సంవత్సరం ముందుగా, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర " ఎం ఎస్ పి" కి దేశవ్యాప్తంగా రైతుల నుండి పత్తిని కొనుగోలు చేయడానికి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ( సి సి ఐ ) ముందుకొస్తుంది. ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, బీహార్ తోపాటు ఉత్తర ప్రదేశ్ లాంటి కొన్ని రాష్ట్రాలలో లక్షలాది మంది రైతులు పత్తి సాగుపై మాత్రమే ఆధారపడి జీవిస్తున్నారు. సమాజానికి ఈ కార్యక్రమం ఎల్లప్పుడూ వెన్నెముకగా ఉపయోగపడుతుంది. అయితే, ఈ ఏడాది వాతావరణ పరిస్థితి తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. పంటకాల దిగుబడి ప్రారంభమైనప్పటికీ, సీసీఐ ఇంతవరకు ఎమ్మెస్పీతో పత్తి కొనుగోళ్లను ప్రారంభించకపోవటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు, అనిశ్చితిలో ఉన్నారు. పండించిన పత్తితో కల్లాలు నిండినా ప్రభుత్వం ప్రకటించిన ధరకు కొనుగోలు చేసేవారు లేకపోవడం శోచనీయం.సేకరణలో జాప్యం వల్ల చిన్న, సన్నకారు రైతులపై తీవ్ర ఆర్థిక ఒత్తిడి ఏర్పడుతోంది, వీరిలో ఎక్కువ మంది కేవలం 2 నుండి 3 ఎకరాల భూమిని కలిగి ఉన్నవారే. రైతులు బలవంతంగా ప్రైవేట్ వ్యాపారులకు విక్రయించాల్సి వస్తే, వారికి క్వింటాల్కు .. 7,000 మాత్రమే అందిస్తున్నారు, అయితే ప్రభుత్వం క్వింటాల్కు .. 8,110 లీళీ గా నిర్ణయించింది. ప్రతి క్వింటాల్కు ఈ ..1,110 తేడా ఉంది.ఇది కాగితంపై చిన్నదిగా అనిపించవచ్చు, కానీ ఎకరాకు 6-7 క్వింటాళ్ల ఉత్పత్తి చేసే చిన్న రైతు మనుగడ కు అత్యధిక నష్టం వాటిల్లే అవకాశం ఉందని అనుభవ పూరిత రైతులు పేర్కొంటున్నారు. ఇది రైతు యొక్క జీవన శైలిలో వ్యత్యాసాన్ని సూచిస్తు, రైతును అదహా పాతాళానికి తొక్కే అవకాశం మారుతుందని తెలిపారు. మహారాష్ట్రలో, రైతులు అధిక దిగుబడిని పొందడం అదృష్టంగా ఉంది, అయితే తెలంగాణ తోపాటు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలలో సాధారణంగా ఎకరాకు 7 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది, ప్రకృతి వైపరీత్యాల వల్ల దురదృష్టవశాత్తు ఈ సంవత్సరం భారీ వర్షాల కారణంగా రైతులు 2 నుండి 3 క్వింటాళ్ల పత్తి దిగుబడిని కలిగి ఉన్నారు. ఇది చాలా తక్కువ దిగుబడి అంటే తక్కువ ఆదాయం అధిక దుర్బలత్వం. వారికి ప్రతి రూపాయి ముఖ్యం. పత్తి సాగులో రైతు కేవలం చేను నుండి పత్తిని సేకరించడానికి క్వింటాల్కు దాదాపు ..800, రవాణా ఖర్చు ..200 భరించాలి. అదనంగా, పురుగుమందులు, పంట నిర్వహణ ఖర్చులు ఉత్పత్తి వ్యయాన్ని మరింత పెంచుతాయి, చివరికి రైతుకు లాభం కాదు కదా పంటపై పెట్టిన పెట్టుబడి వచ్చే అవకాశం లేదు. సిసిఐ ద్వారా ఆలస్యం లేదా నిష్క్రియాత్మకత నేరుగా వారి రుణాలను తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది, రైతు కుటుంబాలకు మద్దతు ఇస్తుంది. తదుపరి పంట సీజన్కు సిద్ధం చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ మంత్రిత్వ శాఖ జోక్యం చేసుకోవడం సీలింగ్ పరిమితి లేకుండా పత్తిని పండించే అన్ని ప్రాంతాలలో లీళీ వద్ద కొనుగోలు కార్యకలాపాలను వెంటనే ప్రారంభించేలా దిదిని ఆదేశించడం అత్యవసరం. అని అన్నదాతలు మేధావులు కోరుకుంటున్నారు.పత్తి కేవలం పంట కాదు లక్షలాది గ్రామీణ కుటుంబాల జీవనాధారం. ప్రభుత్వం చర్యను ఆలస్యం చేసినప్పుడు, దేశాన్ని పోషించే వారిని నిర్లక్ష్యం చేస్తున్నారనే సందేశాన్ని పంపుతుంది. విధాన మద్దతు ధర సేకరణ పథకాల ద్వారా ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులకు అండగా నిలుస్తుంది. పత్తి రైతులు మరింత నష్టపోకుండా సత్వర చర్యలు తీసుకోవాలని మేనేజింగ్ డైరెక్టర్ లలిత్ కుమార్ గుప్తాకు రైతులందరి పక్షాన అన్నదాతలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆలస్యం చేయకుండా సీసీఐ రంగంలోకి దిగి ప్రతి రైతు కష్టానికి గిట్టుబాటు ధర లభించేలా చూడాలి. రైతులు అభివృద్ధి చెందుతున్నప్పుడు, భారతదేశం అభివృద్ధి చెందుతుంది. ప్రభుత్వం నిర్ణయాత్మకంగా వ్యవహరించి మన పత్తి రైతుల విశ్వాసాన్ని పునరుద్ధరించాల్సిన సమయం ఆసన్నమైనదని పలువురు రైతులు మేధావులు విద్యావంతులు విశ్లేషకులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నారు. ఏది ఏమైనప్పటికీ గిట్టుబాటు ధర అన్నదాతలే నిర్ణయించినప్పుడు మాత్రమే వారి కుటుంబాలలో ఆర్థిక స్వాలంబన దేశ అభివృద్ధికి సోపానంగా మారుతుందని పలువురు పేర్కొంటున్నారు. మరోపక్క అతివృష్టి అనావృష్టి ప్రకృతి కన్నెర్ర లాంటి పరిణామాలతో చేతికందిన పంట అందకుండా అందని ద్రాక్ష పండులా మారి రైతన్నకు మరో గుదిబండల మారే పరిస్థితి ఈ ఏడు వ్యవసాయంలో నెలకొంది. ఇప్పటికైనా పాలకులు వ్యవసాయ శాఖ ఉద్యానవన శాఖ ఉన్నతాధికారులు ఈ సమస్యపై దృష్టి పెట్టి రైతులకు అండగా నిలిచి కనీసం ప్రస్తుతం పండిన పంటకైన అదనంగా గిట్టుబాటు ధర వచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసి త్వరితగతిన పత్తి కొనుగోలు తో పాటు తదితర పంటలను సైతం త్వరితగతిన ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేసి రైతన్నకు అండగా నిలవాలని పలువురు విశ్లేషకులు రైతులు కోరుతున్నారు..

## టాస్క్ ఫోర్స్ అధికారుల దాడి

### 97 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

### నాలుగు వాహనాలు సీజ్‌పీడీఎస్ రైస్ అక్రమ రవాణాపై విచారణ

*భూపాలపల్లి, నవంబర్ 09, (ప్రభాతవార్త*

పేదలకు చెందాల్సిన రేషన్ బియ్యాన్ని దొడ్డిదారిన ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న ముఠాను సివిల్ సప్లై, టాస్క్ ఫోర్స్ అధికారులు శనివారం రాత్రి సంయుక్తంగా దాడి చేసి పట్టుకున్నారు. నాలుగు వాహనాల్లో తరలిస్తున్న 97 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ అడిషనల్ సూపరింటెండెంట్ ప్రభాకర్ రావు నేతృత్వంలో స్వాధీనం చేసుకున్నారు. గత కొద్ది రోజుల నుండి కొందరు అక్రమంగా రేషన్ బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ క్రమంలో సివిల్ సప్లై అధికారులతో పాటు టాస్క్ ఫోర్స్ సిబ్బంది గత కొన్ని రోజుల నుంచి పీడీఎస్ రైస్ అక్రమ రవాణాపై గట్టి "నిఘా" పెట్టారు. ఇందులో భాగంగా నాలుగు వాహనాల్లో రేషన్ బియ్యం తరలిపోతున్నట్లు అందిన పక్కా సమాచారంతో రేగొండ మండలం బాగిర్తిపేట క్రాస్ రోడ్డు వద్ద శనివారం రాత్రి సివిల్ సప్లై అధికారులతో పాటు టాస్క్ ఫోర్స్ సిబ్బంది చాకచక్యంగా నాలుగు వాహనాల్లో అక్రమంగా రవాణా జరుగుతున్న 97 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకొని కేసు నమోదు చేశారు. పట్టుకున్న బియ్యాన్ని రంగయ్యపల్లె గ్రామ శివారులోని మారుతి రైస్ మిల్ లో భద్రపరిచి నాలుగు వాహనాలను రేగొండ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ దాడుల్లో టాస్క్ ఫోర్స్ అడిషనల్ సూపరిండెంట్ ప్రభాకర్ రావు, సీఐ వసంత కుమార్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ సివిల్ సప్లై అధికారులు పి సురేందర్ రెడ్డి, రాజు, వేణు. తదితరులు పాల్గొన్నారు, పట్టుబడిన ఈ రేషన్ బియ్యం ఎక్కడికి వెళ్తున్నాయి, వీటిని తరలిస్తున్నది ఎవరు ఎక్కడినుంచి తీసుకెళ్తున్నారనే సమాచారాన్ని తెలుసుకునే పనిలో అధికారులు ఉన్నట్లు తెలిసింది.



## ప్రశాంతంగా ముగిసిన పద్మశాలి సంఘం ఎన్నికలు

### పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా దూడం శంకర్ ఎన్నిక

*సిరిసిల్ల టౌన్, (ప్రభాతవార్త):*



సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం ఎన్నికలు మధ్యంతరంగా నిలిచి పోయిన ఎన్నికలు ఎట్టకేలకు ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యాయి. ఇప్పటికే కార్యవర్గం మొత్తం ఏకగ్రీవంగా 5 డైరెక్టర్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు.పట్టణ పద్మశాలి సంఘం ఎన్నికలు ఆదివారం పోలీసు బందోబస్తు మధ్య ప్రశాంత వాతావరణంలో జరిగాయి మిగిలిపోయిన ఐదు డైరెక్టర్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించి ఎన్నికల అధికారి భూపతి ఫలితాలను ప్రకటించారు. 39 మంది డైరెక్టర్లలో కొన్ని కొంతమంది ఏకగ్రీవం కాగా మరికొంతమందికి ఎలక్షన్స్ నిర్వహించారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు మరియు డైరెక్టర్లకు నియామక పత్రాలను అందించారు. అనంతరం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం చేయించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను మరియు డైరెక్టర్లను పూలమాలలు సాల్వలతో ఘనంగా సత్కరించారు ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు . పద్మశాలి సంఘ ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఎన్నికల అధికారి భూపతి శుభాకాంక్షలు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులుగా దూడం శంకర్, ఉపాధ్యక్షులుగా గాజుల బాలయ్య, మోర రవి, ప్రధాన కార్యదర్శిగా మండల సత్యం, కోశాధికారిగా లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శిగా కోడం శ్రీనివాస్ ,లు ఏకగ్రీవం అయ్యారు.




## బాలిక ఆత్మహత్యాయత్నం

### -గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఘటన

### -విషయాన్ని గోప్యంగా ఉంచిన వార్డెన్, సిబ్బంది

*మహబూబాబాద్ ప్రతినిధి,(ప్రభాతవార్త):*

మహబూబాబాద్ మండలం ముత్యాలమ్మ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో బాలిక ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం ఆశ్రమ పాఠశాలలో పదొవ తరగతి చదువుతున్న బాలిక కూల్‌డ్రింక్‌లో గడ్డిమందు కలుపుకొని త్రాగగా గమనించిన స్థానికులు మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. బాలిక ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటన వెలుగులోకి రాకుండా పాఠశాల వార్డెన్, సిబ్బంది గోప్యంగా ఉంచారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.చీ

## సీజేపై దాడికి నిరసనగా 17న ఛలో ఢిల్లీ

*జనగామ టౌన్, నవంబరు 9 (ప్రభాతవార్త :*

చట్టాన్ని అతిక్రమించి సీజేపై దాడిచేసి దళితుల ఆత్మగౌరవాన్నే కాకుండా న్యాయ వ్యవస్థ స్వతంత్రతను, గౌరవాన్ని రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీశారని దీనికి వివక్షతనే కారణమని, ఆ వివక్షతను ఎదుర్కోవడానికే ఈనెల 17న చలో ఢిల్లీ నిర్వహిస్తున్నామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగల్ల ఉపేందర్ మాదిగపిలుపునిచ్చారు. షాద్‌నగర్ నియోజకవర్గకేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహా మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాగల్ల ఉపేందర్ ఈ నెల 17న మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఛలో ఢిల్లీకి పిలుపునిస్తున్నామని, రాజ్యాంగ రక్షణకోసం, దళితుల మీద దాడులు ఎదుర్కోవడం కోసం ఎక్కడైతే దాడి జరిగిందో అక్కడే దేశానికే ఓ సంకేతాన్నిద్దాం అని, మన ఆస్తిత్వాన్ని, ఆత్మ గౌరవాన్ని, న్యాయాన్ని కాపాడుకోవడం కోసం ఛలో ఢిల్లీకి దళితులు, పీడిత వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఫలక్‌నగర్ మండల ఇంచార్జి జోగు నాగభూషణం మాదిగ, నాగర్కుంట మహేందర్, బొబ్బిలి పాండు, కల్లేపల్లి బాలరాజు, ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఎర్రోళ్ల సురేష్, ప్రేమ్, హర్షవర్ధన్, మనోహార్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు..

## చేనేత కార్మికులకు ఉచిత కంటివైద్యశిబిరం

*బచ్చన్నపేట, నవంబరు 9 (ప్రభాతవార్త :*

బచ్చన్నపేటలోని చారిత్రాత్మక మార్కండేయ దేవాలయం పద్మశాలి భవన్‌లో ఆదివారం చేనేత కమ్యూనిటీ కోసం బృహత్తర ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. యునైటెడ్ వే హైదరాబాద్ సంస్థ, పెర్నోడ్ రికార్డ్ ఇండియా ఫౌండేషన్ వారి ఆర్థిక సహకారంతో, ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వారి సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో యునైటెడ్ వే హైదరాబాద్ బృందం నుండి సీనియర్ మేనేజర్ మెరుగు భరత్, శివపార్వతి, దిలీప్ కుమార్ పాల్గొన్నారు. వారితో పాటు బచ్చన్నపేట పద్మశాలి సంఘం నాయకులు మచ్చ నరేందర్, గుర్రపు బాలరాజ్, వేముల బాలరాజ్, బేతి కృష్ణ మూర్తి, వేముల మురళి, మంగళపల్లి కృష్ణ మూర్తి, రాపెల్లి వెంకటేశ్వర్లు, ఘనపురం ఆనంద్, మల్లిపెద్ది సిద్ధిలింగం, ఘనపురం నగేష్ తదితరులు హాజరై శిబిరం విజయవంతం కావడానికి పూర్తి సహకారం అందించారు.ఈ శిబిరంలో సుమారు 200 మంది చేనేత కార్మికులు వారి కుటుంబ సభ్యులకు కంటి పరీక్షలు చేశారు.






## రాజీ పడడమే రాజా మార్గం

**-లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలి**

**-కాళేశ్వరం, మహదేవపూర్ ఎస్సైలు తమాష రెడ్డి, పవన్ కుమార్**

**-15న భూపాలపల్లి కోర్టులో ప్రత్యేక లోక్ అదాలత్**

మహదేవపూర్, నవంబర్ 9, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు ఈనెల 15న ప్రత్యేక లోక్ అదాలత్ భూపాలపల్లి కోర్టులో నిర్వహించ బడుతుందని కాళేశ్వరం, మహదేవపూర్ ఎస్సైలు గన్‌రెడ్డి తమాష రెడ్డి, కె.పవన్ కుమార్‌లు తెలిపారు. కావున జిల్లాలోని అన్ని కోర్టులలో పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసులు, వివాహ సంబంధిత కేసులు, మోటర్ ప్రమాద క్లైయిమ్‌లు, చెక్ బౌన్స్ కేసులు, గొడవ, ఇతర రాజీ పడదగిన క్రిమినల్ కేసులలో రాజీ చేసుకోవచ్చునని ప్రకటనలో తెలిపారు. కావున కక్షి దారులు 15వ తేదిలోపు మీమీ కేసులను రాజీ చేసుకొనుటకు సంబంధిత కోర్టును గాని, జిల్లాన్యాయ సేవాధికార సంస్థను గాని సంప్రదించాలన్నారు. కక్షి దారులు నవంబర్ 15వ తేదిన జరిగే ప్రత్యేక లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కాళేశ్వరం, మహదేవపూర్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని గ్రామాలలో కాళేశ్వరం, మహదేవపూర్ ఎసైలు తమాషా రెడ్డి, పవన్ కుమార్‌ల ఆధ్వర్యంలో ఇంటింట అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## స్వామివారిని దర్శించుకున్న సినీ నటుడు మధునందన్

మహదేవపూర్, నవంబర్ 9, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర–ముక్తీశ్వర స్వామి వారిని తెలుగు సినీ నటుడు మధునందన్ కుటుంబ సమేతంగా స్వామివారిని ఆదివారం దర్శించుకున్నారు. ఈసందర్భంగా వారు త్రివేణి సంఘమంలో పుణ్యస్నానాలు ఆచరించి గోదావరి మాతకు మొక్కులు చెల్లించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ శుభానందదేవి పార్వతి అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు చేశారు. వారికి ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేష వస్త్రములు, తీర్థ ప్రసాదములు అందజేశారు. తెలుగులో పలు చిత్రాలలో నటించిన ఆయన ప్రస్తుతం హీరో సాయికుమార్ కుమారుడు ఆది హీరోగా నటిస్తున్న సినిమాలో పోలీస్ పాత్ర చేస్తున్నానని తెలిపారు. వారి వెంట మహదేవపూర్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకరి రాజబాబు ఉన్నారు.




# దొంగల ముఠా అరెస్ట్

**-3లక్షల 48వేల నగదు, 6 సెల్ ఫోన్‌లు స్వాధీనం**

**-వివరాలు వెల్లడించిన డిఎస్పీ సూర్యనారాయణ**

కాటారం, నవంబర్ 9, ప్రభాతవార్త

జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేస్తున్న ఐదుగురు సభ్యులు గల దొంగలను పట్టుకున్నట్లు కాటారం డిఎస్పి ఏ.సూర్యనారాయణ తెలిపారు. కాటారం డిఎస్పీ కార్యాలయంలో ఆయన వివరాలు వెల్లడించారు. తక్కువ ధరకు బంగారం ఇస్తామని నమ్మబలుకుతూ కాటారంలో ఓ సూపర్ మార్కెట్ యజమానినీ ఆర్థికంగా మోసం చేసి, కాటారం మండల పరిధిలోని నస్తుర్‌పల్లి వద్ద ఓ వ్యక్తిపై భౌతిక దాడి చేసి దారి దోపిడికి పాల్పడ్డ వారిని పట్టుకునేందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాలతో ప్రత్యేక బృందాలుగా గాలింపు చర్యలు చేపడుతుండగా



శనివారం రాత్రి కాటారం మండల పరిధిలోని చింతకాని గ్రామ శివారులో ఐదుగురు వ్యక్తులు, ఇద్దరు మగ, ముగ్గురు మహిళలు కాటారం నుండి మేడారం వైపు వెళ్తు అనుమానస్పదంగా కనిపించడంతో వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించినట్లు తెలిపారు. సూపర్ మార్కెట్ యాజమానితో పాటు, ఓ వ్యక్తి పై భౌతిక దాడి చేసి దారి దోపిడి చేసింది తామేనని నిందితులు ఒప్పుకున్నట్లు వెల్లడించారు. ఈ నేరాలు చేసిన వారిలో ప్రకాశం జిల్లాకు చెందిన రాజు సోలంకి , నాగపూర్‌కు చెందిన పుణ్య బాలచంద్ రాథోడ్, మీనా పుణ్య రాథోడ్, మహారాష్ట్ర కారేగావ్‌కు చెందిన శాంతి విజయ సోలంకి, స్వప్న ఈశ్వర్ సోలంకి ఉన్నట్లు పోలీసులు గుర్తించి అరెస్టు చేసి, నిందితుల నుంచి రూ.3లక్షల 48వేల నగదు, 6 సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసును ఛేదించిన కాటారం సిఐ ఈవూరీ నాగార్జున రావు, ఎస్సై ఆకుల శ్రీనివాస్, ఎస్సై జక్కుల మహేష్, హెడ్ కానిస్టేబుల్ ప్రవీణ్, కానిస్టేబుల్‌లు రాజు, నాగరాజు, రామారావు జంపన్న, ఐటీ కోర్ వేణులను జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ అభినందించారని డిఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ..కాటారం సబ్ డివిజన్ ప్రజలు ఎవరూ దొంగల, మోసగాళ్ల భారిన పడవద్దని, ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. అలాగే ఎలాంటి సమస్యలు ఉన్న పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, కానిస్టేబుల్‌లు హరీ కుమార్, గణేష్, లక్ష్మీ రాజ్, హరీష్, జగన్, శిరీష, జ్యోతి, స్వాతి, హోం గార్డు తిరుపతి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కు శుభాకాంక్షలు తెలిపిన మధు వంశీ కృష్ణ

చిట్యాల, నవంబర్ 9 ప్రభాతవార్త:

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ను హైదరాబాదులోని తన నివాసానికి వెళ్లి శాలువాతో ఘనంగా సన్మానించిన అనంతరం బొకే ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**జిల్లా కేంద్రంలో పండుగ వాతావరణం**

భూపాలపల్లి, నవంబర్ 09, ప్రభాతవార్త :



భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి ఈ వేడుకలు సెంటర్ వద్ద పండుగ వాతావరణని తలపించాయి. భూపాలపల్లి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని కార్యకర్తలు ఎమ్మెల్యేకు అభినందనలు తెలియజేయడానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. సామాజిక న్యాయానికి ప్రతికైన ఈ ప్రాంతంలో వేడుక నిర్వహించడం గండ్ర సత్యనారాయణ రావు నిబద్ధతకు నిదర్శనంగా మేము భావిస్తున్నామని తెలిపారు. మాజీ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, నాయకులు బుర్ర కొమురయ్య,క్యాతరాజు సాంబమూర్తి, మహేష్ రెడ్డి, అంబాల శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ నాయకులు మాలతి, పద్మ, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్పీ బలోపేతం కోసం కృషి చేయాలి

**-టీఆర్పీ జిల్లా అధ్యక్షులు రవి పటేల్**

**-టీఆర్పీలో పలువురు యువకుల చేరిక..**

కాటారం, నవంబర్ 9, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో ఆదివారంతెలంగాణ రాజ్యాధికార పార్టీలో బొద్దు తరుణ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువకుల చేరికలు జరిగినట్లు తెలిపారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రవి పటేల్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. అనంతరం యువకులు మాట్లాడుతూ..తీన్మార్ మల్లన్న ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని, తెలంగాణ రాష్ట్రంలో బహుజనుల కోసం పోరాడుతున్న ఏకైక వ్యక్తి తీన్మార్ మల్లన్న అని అన్నారు. ఆయనతోనే ఈ రాష్ట్రం పురోగతి సాధిస్తుందని



మాకు విశ్వాసం ఉందన్నారు. కనుక టిఆర్పి పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. తీన్మార్ మల్లన్న విద్య, వైద్యం, సత్వర న్యాయం, భూమిలేని పేద రైతులకు రెండు ఎకరాల భూమి, ఇలాంటి అంశాలతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతో కలుసుకొని ప్రభుత్వాన్ని 2028లో ఏర్పాటు చేస్తామని, దానికి మా వంతుగా శక్తివంచన లేకుండా క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు. అనంతరం రవి పటేల్ మాట్లాడుతూ..పార్టీలో చేరిన యువకుల అందరికీ స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేసి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ నిజాయితీగా ప్రజా సమస్యల మీద పోరాడాలని, సమస్య ఎక్కడున్నా పార్టీ కార్యకర్తలు ముందుండాలని అన్నారు. అందరిని కలుపుకొని పోతూ క్షేత్రస్థాయిలో వాటిని బలోపేతం చేస్తూ నిజాయితీగా పని చేయాలని అన్నారు. రాబోవు రోజుల్లో టీఆర్పీ పార్టీలో యువతకు పెద్దపీట వేస్తూ రాజకీయ అవకాశాలు లభిస్తాయని, కష్టపడి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొద్దు తరుణ్‌తో పాటు కాటారం కార్యకర్తలు, జిల్లా నాయకులు ఇనుగాల ప్రణయ్ రాజ్, గందు కరుణాకర్, సామల చంద్రశేఖర్, బండి సునీల్, ఎండి సలీం పాషా పాల్గొన్నారు.

# పేదల ఆత్మగౌరవాన్ని పెంచింది సిపిఐ(ఎంఎల్)న్యూడెమాక్రసీ

**నల్లబెల్లి, నవంబర్ 9, ప్రభాతవార్త**

అమరవీరుల త్యాగాల ఫలితంగానే భూములు సాధించుకొని పేద ప్రజలు ఆత్మగౌరవంతో బతుకుతున్నారని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్,పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు ఉద్ఘాటించారు. ఆదివారం మండల కేంద్రంలోని మేడపల్లి గ్రామంలో దుస్స చేరాలు స్మారక స్తూపం వద్ద కామ్రేడ్ పి.డి.ఎస్.యు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్ అధ్యక్షతన కామ్రేడ్ దుస్సా చేరాలు స్మారక సభను నిర్వహించారు. ఈసభకు ముందు అంబేద్కర్ స్టాచ్యూ నుండి అమరవీరుల స్తూపాల వరకు భారీ ప్రజా ప్రదర్శన నిర్వహించిన అనంతరం అమరవీరులకు రెండు నిమిషాలు మోనం పాటించి కామ్రేడ్ దుస్సా చేరాలు, రాయల రమేష్, మారుతినేని సంపత్ రావు, స్తూపం పై జెండా ఆవిష్కరణ వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ బహిరంగ సభకు ముఖ్య వక్తగా వచ్చిన కామ్రేడ్ పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు, పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం సిపిఐ ఎంఎల్ పార్టీ ఆవిర్భవించిందని, దున్నేవానికి భూమి కావాలని నినాదంతో నిరంతర పోరాటాన్ని కొనసాగిస్తూ లక్షల ఎకరాల భూమిని పేద




ప్రజలకు సాధించి పెట్టిందని, భూమి సేద్యం చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తూ ఆత్మగౌరవంతో బ్రతుకుతున్నారని వారు తెలిపారు. నేటి పాలకులు దేశ సంపదను దళారులుగా మారి బహుళ జాతి కంపెనీలకు దోచిపెడుతున్నారని, ఆ సంపదతో ప్రపంచ కుబేరులుగా మారి రాజకీయ వ్యవస్థని తమ ఆధీనంలో ఉంచుకుంటున్నారని వారు విమర్శించారు. పేదవాడు రోజురోజుకీ పేదవాడుగా మారుతున్నారని, ఆదాని,అంబానీ లాంటి లాంటివాళ్ళు దేశాన్ని ఏలుతున్నారని వారు విమర్శించారు. దేశంలో ఉన్న సంపాదనదోపిడీ చేస్తున్న వీరిని ప్రశ్నిస్తున్న వారి పై నిర్బంధం విధిస్తూ, బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో హత్యలు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు నెలల పసిపాప అని చూడకుండా చత్తీస్గడ్ రాష్ట్రంలో పాలకులు దుర్మార్గంగా చంపి వేస్తున్నారని, ఆవేదన వ్యక్తం చేస్తారు. ఇలా వేలాది మంది అమరవీరులు తమ వేడి నెత్తురు చిందిస్తే ఈ కొద్దో గొప్పో అవకాశాలు పొందుతున్నారన్నారు. కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి నుండి మొదలుకొని రామ నర్సయ్య, నీలంరామచంద్రయ్య, జంపాల ప్రసాద్, దొరన్న, ఎల్లన్న, గణేషన్న,లింగన్న ఈ వరుసలో అనేకమంది తమ ప్రాణాలను అర్పించారు. విప్లవ విద్యార్థి ఉద్యమం లో అమరవీరులైన జార్జిరెడ్డి, జంపాల జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ శ్రీపాద శ్రీహరి కుల శంకర్,రంగవల్లి, సాంబయ్య,ఈ సమాజ మార్పు కొరకు, శాస్త్రీయ విద్యాసాధన కోసం,విద్యార్థుల హక్కులకై,విద్యార్థుల సమస్యల పరిష్కారంకై, న్యాయమైన ప్రజా పోరాటాలను బలపరచుటకై, సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకరించుటకై, భూమి భుక్తి విముక్తి కొరకు జరిగే నూతన ప్రజాస్వామిక విప్లవంలో తమ ప్రాణాలను త్యాగం చేశారని వారు కీర్తించారు. వారి ఆశయ సాధనలో అందరూ ప్రయాణించాల్సిన అవసరం ఉందని, వారి అమరత్వానికి విప్లవ జోహార్లు అర్పిస్తున్నామని వారు తెలిపారు. వారి ఆశయ సాధన కోసం పయనించడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని వారన్నారు. ఈ సంస్మరణ సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రామ కార్యదర్శి రవి, పి.డి.ఎస్.యు ఉమ్మడి వరంగల్ జిల్లాల ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్, ఏఐకేఎంఎస్ నాయకులు ఎర్ర ఐలయ్య, బీమాగాణి మల్లయ్య రమేష్ రాజు శివయ్య,అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇట్టబోయిన రవి, వీడియోస్యూ జిల్లా తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలు మరింత బలోపేతం కావాలి

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**నెక్కొండ, నవంబర్ 9, ప్రభాతవార్త**

మహిళ సంఘాలు మరింత బలోపేతం కావాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నెక్కొండ మండలం దీక్షకుంట గ్రామంలో మహిళలకు జూట్ బ్యాగుల తయారీ శిక్షణ కార్యక్రమం డీఆర్డీఏ, ఎస్బీఐ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని,అదే విధంగా మహిళా సంఘాల సభ్యులు ప్రభుత్వ సహకారంతో కుటీర పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగు పరుచుకోవాలన్నారు.వ్యవసాయ అనుబంధ రంగాలైన పాలు,పెరుగు, కూరగాయలు




పెంపకం ద్వారా అధిక లాభాలు సాధించవచ్చని,నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేయడం ద్వారా గ్రామాల్లో మార్కెట్ లభిస్తుందని అన్నారు.అదే విధంగా గ్రామంలోని14 మహిళా సంఘాలకు 2 కోట్ల70 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలను సంఘాల సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పీడీ రేణుకాదేవి,టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ ఛైర్మెన్లు రావుల హరీష్ రెడ్డి, పాలయి శ్రీనివాస్, ఏపి ఎం. కిరణ్,టిపీసీసీ మెంబర్ పెండెం రామానంద్,మండలఅధ్యక్షులు బక్కి అశోక్ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కర్నాటి పార్వతమ్మ డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ,మార్కెట్ డైరెక్టర్ లు రావుల మహిపాల్ రెడ్డి, దుదిమెట్ల కొమురయ్య, బొమ్మెరాబోయిన రమేష్ యాదవ్, మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్ ,దీక్షకుంట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మెర్గు కుమారస్వామి, పులి నవీన్, రాంబాబు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

**దుగ్గొండి, నవంబర్ 9, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలోని తిమ్మంపేట నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు రొట్టె రమేష్ కేక్ కట్ చేశారు. ప్రధాన కార్యదర్శి కొలిపాక భాస్కర్, ఉపాధ్యక్షులు బైరి నిరంజన్, కొనగండ్ల చిరంజీవి, కోశాధికారి దండుశంకర్, సహ కార్యదర్శి మచ్చిక కిరణ్, ప్రచార కార్యదర్శి కొలిపాక భాస్కర్, దుగ్గొండి మండలం బిసి సెల్ అధ్యక్షులు పెండ్యాల సాంబయ్య, మండల కమిటీ మెంబర్ గిన్ని



స్వామి, సొడరపు బాలయ్య, యూత్ అధ్యక్షులు అనుమాండ్ల దిలీప్, యూత్ కమిటీ ఉపాధ్యక్షులు దండు రాజేందర్, నల్లగొండ కిరణ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సోడారపు రాజు, కోలిపాక వెంకటేశ్వర్లు ,గ్రామ కమిటీ మెంబర్స్ దాసి నవీన్, బొంత రమేష్, పోదుల సాంబయ్య, సోడారపు రవి, మామునూరు నవీన్, మేక అశోక్, దోనపాటి రాజేందర్ రెడ్డి ,భరత్ రెడ్డి, కొండ్ర సూరయ్య, సొసైటీ డైరెక్టర్ కోమాండ్ల సూరారెడ్డి, కొత్తపెల్లి రాజమోళి, గొల్లన రంజిత్, బొంత రఘు, బైరి రాజు, బోదే శ్రీనివాస్‌రెడ్డి, నామిళ్ళ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ

**చెన్నారావుపేట, నవంబర్ 9, ప్రభాతవార్త**

మండలంలోని చెన్నరావుపేట కాలనీ లో మృతురాలి కుటుంబానికి బిఆర్ఎస్ నాయకులు బియ్యం పంపించేశారు. కాలనీకి చెందిన జంగిలి కొమురమ్మ ఇటీవలే అనారోగ్య కారణంతో మృతి చెందింది. ఇట్టి విషయాన్ని స్థానిక పార్టీ నాయకత్వం ద్వారా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల పార్టీ అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య రెడ్డి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక నాయకులతో కలిసి వారి ఇంటికి విచ్చేసి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని సహాయంగా అందించారు. గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్మెట సాంబయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి సాదు నర్సింగరావు, నాయకులు పసునూరి యాకోబు, సింగిరెడ్డి అనిల్, పందిర్ల రాజేందర్, సాధు రాజు, బొమ్మకంటి నర్సయ్య,జెంగిలి పాణి, ఆకులపల్లి సుదర్శన్, అందే ప్రవీణ్,తీగల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

**దుగ్గొండి, నవంబర్ 9, ప్రభాతవార్త**



మండలంలోని దేశాయిపల్లి గ్రామానికి చెందిన లాసాని రాదాబాయి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆదివారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట బిఆర్ఎస్ యూత్ కన్వీనర్ ఎన్ఆర్ఐ శానబోయిన రాజ్‌కుమార్ సహకారంతో మృతురాలి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందించారు. ఈ పరామర్శలో మాజీ ఎంపిటిసి మోర్తాల రాజు, నాయకులు కుడుతాల రాజీరు, బొమ్మన మోహన్, కొల్లూరి రాజు, చల్ల కిషన్, దేవసాని భాస్కర్, మోర్తాల నర్సింగరావు, లాసాని రాజు, లాసాని సురేష్, ఇమ్మడి పవన్‌కళ్యాణ్, మోర్తాల రఘు తదితరులు పాల్గొన్నారు.

## ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**భూపాలపల్లి, నవంబర్ 9, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘమైన సింగరేణి ఐ ఎన్ టి యూ సి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు.ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం భూపాలపల్లి స్ట్రక్చర్ కమిటీ సభ్యులు షేక్ హుస్సేన్ ఆధ్వర్యంలో, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలు స్థానిక ఆఫీసులో ఘనంగా నిర్వహించడమైనది.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ కుడుదుల శంకర్, రవి కిరణ్. ఓబిసి బ్రాంచ్ సెక్రటరీ నవీన్, సెంట్రల్ కమిటీ సభ్యులు సంపత్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ కుడుదుల రాయమల్లు, ఫిట్ సెక్రటరీలు పొతుకు సమ్మయ్య లక్ష్మీ మ్నారాయణ, సంఘం శ్రీనివాస్ , భారత్ శ్రీనివాస్, శెట్టి శ్రావణ్, సిరంగి రాజయ్య, అప్పం రాములు, ఎం శ్రీనివాస్ , రాకేష్, చరణ్, శరత్, నరేష్, రామ్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు



# అనుమతులు తప్పని సరి

(వార్త కథనానికి స్పందన)

*మోతె.. నవంబర్ 10 ప్రభాత*




ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా ఇసుకను రవాణా చేస్తే వాల్ట చట్టం కింద పిడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని ఆర్ఐ కరుణాకర్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం వార్త దిన పత్రికలో ప్రచురితమైన "జోరు గా.. ఇసుక దందా" కథనానికి రెవిన్యూ అధికారులు స్పందించారు. ఆదివారము మండల పరిధి లోని నర్సింహాపురం వంతెన వద్ద ఇసుక తొడుతున్న ప్రాంతం ను ఆర్ఐ కరుణాకర్ రెడ్డి పరిశీలించారు. అక్కడి పరిస్థితులను సందర్శించి స్థానికులతో మాట్లాడారు. ఎవరైనా చట్ట వ్యతిరేక పనులు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నేటికి ఇసుక అనుమతులు ఎవరికి ఇవ్వలేదని, ఇసుక తరలిస్తే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.



# బీసీ రిజర్వేషన్లు సామాజిక తెలంగాణ నిర్మాణం లో కీలక అడుగు

*..సూర్యాపేట టౌన్, నవంబర్ 09, ప్రభాతవార్త:*



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన సామాజిక తెలంగాణ నిర్మాణంలో కీలక అడుగు అని తెలంగాణ జన సమితి అధ్యక్షులు కోదండరాం అన్నారు. సూర్యాపేటలోని తిరుమల గ్రాండ్ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ జన సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యువజన సమితి నాయకులు నారబోయిన కిరణ్ అధ్యక్షతన నిర్వహించిన సామాజిక తెలంగాణ బీసీ రిజర్వేషన్లు ప్రాతినిధ్య ప్రజాస్వామ్యంపై జరిగిన సదస్సులో ప్రధాన వక్తగా పాల్గొని ఆయన మాట్లాడారు. సదస్సు లో ప్రారంభంలో మహాత్మా జ్యోతిబపులే, బి ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేశారు. తెలంగాణ ప్రజలు ఎన్నో త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం వర్గాల నుండి తెలంగాణ ఆధిపత్యం వర్గాలకు అధికార బదలాయింపు కొరకు కాదని ప్రజలందరికీ భాగస్వామ్యం కల్పించడం కొరకు సాధించుకున్నామని ఆ దిశగా అడుగులు వేయడమే తెలంగాణ ప్రజల యొక్క కర్తవ్యం అని అన్నారు. బీజేపీ మొదటి నుంచీ కుల గణనకు వ్యతిరేకమని, రాష్ట్ర ప్రభుత్వం కుల గణన ప్రారంభించడం హర్షించదగ్గ విషయం అని తెలిపారు. అందరూ ఐక్యంగా పోరాడి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు సాధించాలన్నారు.. ప్రజలకు కావలసింది ఉచిత పథకాలు కాదు !! సమానత్వం, ఆత్మగౌరవం అన్నారు. రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన చట్టాలు, ఆర్డినెన్సులను గవర్నర్లు ఆమోదంతెలపకపోవడందురదృష్టకరమన్నారు. రిజర్వేషన్లు 50!! దాటొద్దు అనేది సుప్రీం కోర్టు తీర్పు కాదని, 1931 బీసీ సెన్సస్, 1961 సెన్సస్, 1979 మండల కమిషన్ రిపోర్టులను పరిగణనలోకి తీసుకొని అప్పటి పరిస్థితుల్లో కోర్టు ఆ అభిప్రాయం వ్యక్తం చేసిందని చెప్పారు. రిజర్వేషన్లు సవరించుకోవచ్చని మండల కమిషన్ రిపోర్టులోనే ఉందన్నారు. రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చి న్యాయ సమీక్ష నుండి రక్షణ కల్పించాలి అన్నారు. ప్రజలు ఎన్నుకున్న శాసనసభ చట్టం చేసి పంపితే దాన్ని తిరస్కరించే అధికారం గవర్నర్లకు లేదని, గవర్నర్లు కేంద్ర ప్రభుత్వ ఏజెంట్లుగా వ్యవహరిస్తూ ఫెడరల్ వ్యవస్థకు తూట్లు పొడుస్తున్నారని పేర్కొన్నారు. సామాజిక అసమానతలను నిర్మూలించడంలో రిజర్వేషన్లు కీలక సాధనమని, తెలంగాణ జన సమితి పార్టీ ఏర్పడినదే సామాజిక ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణం కోసం అని పేర్కొన్నారు. పదేళ్ల టీఆర్ఎస్ పాలనలో బీసీలకు అన్యాయం జరిగిందని, ఉన్న రిజర్వేషన్లను కూడా తగ్గించారని విమర్శించారు. రాబోయే నవంబర్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా సదస్సులు, సెమినార్లు నిర్వహించి ప్రజల్లో చైతన్యం కలిగిస్తామని, డిసెంబర్‌లో హైదరాబాద్‌లో భారీ ర్యాలీ, జనవరిలో ఢిల్లీలో దీక్షలు, ధర్నాలు నిర్వహిస్తామని ప్రకటించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. ధర్మార్జున్ మాట్లాడుతూ బిజెపి నాయకులు ఇక్కడ మద్దతు తెలపడం కాదు ఢిల్లీలో ఉన్న పార్టీ వైఖరిందో చెప్పే విధంగా అల పార్టీ నాయకత్వం మీద ఒత్తిడి తేవాలని గతంలో తెలంగాణ బిల్లు కొరకు కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్ మెట్ల మీద నిరసన చెప్పారని అదే తరహాలో నేడు బిజెపి ఎంపీలు ఢిల్లీలో పోరాటం చేయాలని అన్నారు. బీసీ రిజర్వేషన్ సాధన కొరకు వివిధ పాయలుగా జరుగుతున్న ఉద్యమం సమన్వయంతోటి సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్ ధ్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు నాగరాజు గౌడ్ బీసీ జేఏసీ కన్వీనర్ చనమల నరసింహ లీగల్సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వీరేష్ నాయక్ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ గౌడ్ యువజన సమితి జిల్లా కార్యదర్శి నాలుగు నాయక్ రైట్ జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ పార్టీ జిల్లా నాయకులు సుమన్ నాయక్ బిసి సెల్ జిల్లా నాయకులు పిట్టల మురళి పట్టణ మైనార్టీ ఎస్టీ సెల్ కన్వీనర్ దేవత సతీష్ నాయకులు భాష బోయిన వేణు జువారి సతీష్ లోకేష్ భరత్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సదస్సు పలు తీర్మానాల్ని ఆమోదించింది. తీర్మానాలు;కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ల బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చాలి. రాబోయే శీతాకాల సమావేశాల్లోనే పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపచేయాలిబీసీ రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ ఉద్యమ రీతిలో ఐక్య ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలి...రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర పాలకులతో చర్చించాలి.

# కోటి రూపాయలు దాటిన యాదగిరిగుట్ట దేవస్థానం ఆదాయం

శ్రీ స్వామివారికి సువర్ణ పుష్పార్చన.

రికార్డు స్థాయిలో మొక్కులు తీర్చుకున్న భక్తులు

*.. యాదగిరిగుట్ట, నవంబర్ 9, ప్రభాతవార్త :*





యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం ఆదివారం వివిధ కైంకర్యాల ద్వారా వచ్చిన ఆదాయం గతంలో ఎన్నడు లేని విధంగా రికార్డు స్థాయిలో వచ్చింది. కార్తీక మాసం ఆపై సెలవు రోజు కావడంతో భక్తులు ఉదయం నుండి రాత్రి వరకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో శ్రీ స్వామివారి దేవస్థానానికి 1 కోటి 57 వేల,322 రూపాయలు భారీ ఆదాయం చేకూరింది. అంతేకాకుండా కార్తీక మాసంలో మొక్కులు తీర్చుకునే ప్రత్యేక పూజా కార్యక్రమం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజలను 1609 జంటలు చేపట్టారు. దీంతో కేవలం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజల ద్వారా దేవస్థానానికి 16 లక్షల 9వేల రూపాయలు భారీ ఆదాయం చేకూరింది. కొండకింద విష్ణు పుష్కరణిలో తలనీలాల సమర్పణ సత్యనారాయణ స్వామి వ్రత పూజలు, అన్న ప్రసాద వితరణ వద్ద భక్తులు అధిక సంఖ్యలో మొక్కులు తీర్చుకోగా, కొండపైన శ్రీ స్వామివారి మొక్కు కళ్యాణంలో 133 జంటలు పాల్గొన్నారు. ప్రసాద కౌంటర్ల వద్ద భక్తులు ప్రసాదం కొనుక్కునేందుకు కూడా బారులు తీరారు. ధర్మ దర్శనానికి నాలుగు గంటల పైగా విఐపి దర్శనానికి రెండు గంటల పైగా సమయం పట్టింది. శివాలయానికి కూడా భక్తులు పోటెత్తి స్వామి వారి దర్శనం చేసుకున్నారు కార్తిక దీపాలు వెలిగించిన భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఈవో వెంకట్రావు ఆధ్వర్యంలో ఉద్యోగులు, అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.

# ఉమామహేశ్వర ఆలయంలో...పున: ప్రతిష్ట సహిత కుంభాభిషేక మహోత్సవాలు

*బీబీనగర్, నవంబర్ 9 ప్రభాతవార్త:*

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని అక్కన్న మాదన్నల ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వేణుగోపాలస్వామి ఉమామహేశ్వర ఆలయాల్లో పార్వతి అమ్మవారు పున: ప్రతిష్ట మహోత్సవాలు కొనసాగుతున్నాయి. ఆదివారం ఉదయం స్థాపిత దేవత పూజ, మూలమంత్ర హవనాలు, ఫల పుష్పాదివాసం, మూలమంత్రహవనాం,శయ్యాదివాసం,యహా లింగార్చన, హారతి, అవదారములు, గర్తన్యాసం, శిలాన్యాసం, వాస్తు పర్య గ్నికరణం కార్యక్రమాలను వేద పండితులు శ్రీ పాలెపు రామకృష్ణ శర్మ, శ్రీమన్నారాయణ చార్యులు,జై జైశ్రీరామ్ లు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కావాడపు శివారెడ్డి,ఈవో రుద్ర వెంకటేశం మాజీ చైర్మన్ దండెం అనిత ప్రభాకర్, మాజీ సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్, విగ్రహ దాతలు తంతరపల్లి సులోచన రామచందర్ గౌడ్, ఆకుల ప్రసన్న శ్రీనివాస్, ప్రతిష్టా దాతలు అర్చన హృదయ కుమార్ రెడ్డి, సరిత అగర్వాల్ పంకజ్ అగర్వాల్, రమ్యా రెడ్డి, అభిలాష్ రెడ్డి, రాజ్యలక్ష్మి వేణుగోపాల్, సహాయ కమిషనర్ కె భాస్కర్, ధర్మకర్తలు కందాడి రమణమ్మ బాల్ రెడ్డి, దండెం రవీందర్, గాండ్ల నగేష్, టీజీ జస్వంత్ సింగ్, మునిగళ్ళ కొండల్, భాస్కర్ రెడ్డి నాయకులు వెంగల ప్రతాపరెడ్డి, వెంగల భాస్కర్ రెడ్డి, మునిగళ్ళ మధు, పచ్చిమట్ల వంశీ గౌడ్, ఆకుల ప్రవీణ్ కుమార్, వెంగల భాను ప్రకాష్ రెడ్డి, మునిగళ్ళ ప్రసాద్ తదితరులు ఉన్నారు.





# పసర లో హైవే పై చేవెళ్ల గుంత..?



### ఏ క్షణాన ఏ ప్రమాదంజరుగునో
### ప్రమాదాలకు నిలయంగా 163వ జాతీయ రహదారి.

**గోవిందరావుపేట ప్రభాతవార్త** పసర లో హైవే పైన పి ఎస్ ఆర్ గార్డెన్ ఎదురుగా చేవెళ్ల ప్రమాద గుంతలుగా ఏర్పడి, ఏ క్షణాన ఏ ప్రమాదం జరుగునో ఆ స్థాయిలో భారీ గుంతలు తయారయ్యాయి. అలాగే జాతీయ రహదారి,ములుగు జిల్లా కేంద్రం నుంచి ఏటూర్ నాగారం 163వ జాతీయ రహదారి సుమారు 60 కిలోమీటర్ల మేర రహదారి అడుగడుగునా ఛిద్రంగా మారి ప్రయాణికుల పాలిట నరకప్రాయంగా తయారైంది. దీంతో పలు చోట్ల వాహన ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఇంత జరుగుతున్న, నేషనల్ హైవే అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తుండటంతో పలువురు బాహాటంగానే విమర్శిస్తున్నారు. జాతీయ రహదారి ములుగు చిన్న గట్టమ్మ, జవహార్ నగర్ టోల్గేట్ నుంచి లింగాపూర్ వరకు, చల్వాయి బుస్సాపూర్ నుండి పసర గుండ్ల వాగు వరకు, రహదారి వెంట గుంతలు గుంతలుగా ఏర్పడ్డాయి. నిత్యం ఇసుక వాహనాలు, చతిస్గడ్ రాష్ట్రానికి వెళ్లే భారీ వాహనాలు, ప్రయాణికులతో రద్దీగా ఉంటాయి. పసర పి ఎస్ ఆర్ గార్డెన్ పరిధిలో, జాతీయ రహదారి మధ్యలో రెండు ఫీట్ల లోతుతో, మూడు భారిగుంతలు ప్రమాదకరంగా తయారయ్యాయి. ఆ ప్రాంతంలో ఉన్న స్థానికులు భారీ గుంతల వలన ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని, భారీ ప్రమాదం జరిగే విధంగా గుంతలు తయారయ్యా అని అంటున్నారు.అదే విధంగా కోటగడ్డ క్రాస్ రోడ్ లో కాంట్రాక్టర్ నిరక్ష్య పనుల వలన తాత్కాలిక మరమ్మతులు చేసి వదిలేస్తున్నారు. మరమ్మతులు చేసిన వారానికే రహదారి మధ్యలో భారీ గుంతలు తయారవుతూ ఉంటేనే ఉంటాయి. రహదారిపై మరింత రద్దీగా వాహన రాకపోకలు నిత్యం సాగుతూ ఉంటాయి. రహదారిపై అధికారుల ఆలనా పాలనా లేక పెద్ద పెద్ద గోతులతో దారుణంగా తయారయ్యింది. దీంతో ఈ రహదారిపై వెళ్లే ప్రయాణికులు పలువురు ప్రమాదాలకు గురయ్యారు. కోటగడ్డ క్రాస్ రోడ్ లో, పి ఎస్ ఆర్ గార్డెన్ లో సమీపంలో, మండల కేంద్రంలో కాలేజీ, దుంపల్లిగూడెం క్రాస్ రోడ్ లో, పలు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టనట్లు వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది. ఇకనైనా 163వ జాతీయ రహదారిని శాశ్వత మరమ్మతులు చేయాలని, ప్రజలు కోరుతున్నారు.

# ప్రజల రక్షణే నా బాధ్యత

### విధులు నిర్వహిస్తున్న పసర ఎస్. ఐ.



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మండలం లో ప్రజల రక్షణే నా బాధ్యతని పసర ఎస్సై అచ్చ కమలా కర్ విధులు నిర్వహిస్తున్నారు. ఆదివారం బుస్సాపూర్ గ్రామంలో జరిగిన దొంగతనం కేసు విచారణలో ఆయన చూపించిన ప్రత్యేక శైలి, నిబద్ధత అభినందనీయం...దొంగతనం జరిగిన వెంటనే ఆయన తక్షణమే స్పందించి విచారణ చేపట్టడం దొంగలను పట్టుకొని కేసు నమోదు చేయడం అభినందనీయం...తనదైన శైలిలో విచారణ జరిపి నిందితులను పట్టుకోవడం, క్రిమినల్ కేసులలో ప్రత్యేక ముద్ర వేయడం ద్వారా ఆయన పోలీసు వ్యవస్థకు మరింత వన్నె తెస్తున్నారు.సామాజిక భద్రతపై దృష్టిలో ఉంచుకొని కేవలం నేరాల విచారణకే కాకుండా, సీసీ కెమెరాల ఏర్పాటు, గుడుంబా, గంజాయి బ్యాచ్‌పై నిఘా, ఆకతాయిలపై చర్యలు వంటి వాటిపై దృష్టి సారించడం ద్వారా పసర ఎస్ ఐ. శాంతి భద్రతల పరిరక్షణకు, సమాజ భద్రతకు ఎంతగానో కృషి చేస్తున్నారు. అంతే కాకుండా విపత్తు సహాయక చర్యలలో వర్షాకాలంలో ముంపు ప్రాంతాలను సందర్శించి ముందుగానే హెచ్చరికలు జారీ చేయడం, సహాయక చర్యల్లో పాలుపంచుకోవడం ఆయనలోని సామాజిక బాధ్యతను, మాన`వత్వాన్ని తెలియజేస్తున్నాయి. గోవిందరావుపేట ప్రాంతంలో పసర ఎస్సై పనితీరు నిజంగా శభాష్ అనిపించుకునేలా ఉంది. ఆయన నిబద్ధత, పట్టుదల మిగతా పోలీసు అధికారులకు ఆదర్శప్రాయం అని చెప్ప వచ్చును...

# ఈ రోడ్డు వేయండి మహా ప్రభో

### మూడు కిలోమీటర్ల రోడ్డు కోసం
### మూడు మండలాల ఎదురుచూపులు!
### దశాబ్దాలుగా నెరవేరని మన్నెగూడెంతక్కలపల్లి తారు రోడ్డు కల!
### పాలకులు మారిన రోడ్డు మారకపాయే



**భీమారంకథలాపూర్, ప్రభాతవార్త :** భీమారం, కథలాపూర్, కోరుట్ల మూడు మండలాల ప్రజల రవాణా కష్టాలకు పరిష్కారం చూపాల్సిమన్నెగూడెం తక్కలపల్లి గ్రామాల మధ్య కేవలం మూడు కిలోమీటర్ల తారు రోడ్డు నిర్మాణం దశాబ్దాలు గడుస్తున్నా కార్యరూపం దాల్చకపోవడంపై ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలకులు మారుతున్నా, తమ కష్టాలు మాత్రం మారడం లేదని స్థానికులు వాపోతున్నారు. భీమారం మండలం మన్నెగూడెం గ్రామం నుండి కథలాపూర్ మండలం తక్కలపల్లి గ్రామాల మధ్య నిర్మించాల్సిన ఈ కీలక రహదారి కోసం భీమారం, కథలా పూర్ మండలాలతో పాటు కోరుట్ల మండల ప్రజలు కూడా దశాబ్దాలుగా నిరీక్షిస్తున్నారు.వరద కాలువే అసలు సమస్యకు మూలం!గతంలో భాగానే ఉన్న ఈ ప్రధాన రహదారికి సుమారు 15 సంవత్సరాల క్రితం మన్నెగూడెం తక్కలపల్లి మధ్య నిర్మించిన వరద కాలువ శాపంగా మారింది. కాలువ నిర్మాణం కారణంగా రోడ్డు పూర్తిగా దెబ్బతింది. ఆ తరువాత మరమ్మతులకు నోచుకోక, ప్రస్తుతం గుంతలతో బురద మయంగా మారి వర్షాకాలంలో బురదతో ప్రయాణానికి అత్యంత అసౌకర్యంగా, ప్రమాదకరంగా మారింది. ఈ మూడు కిలోమీటర్ల రోడ్డు పూర్తయితే మూడు మండలాల ప్రజలకు రవాణా సౌలభ్యం మెరుగుపడి, సమయం, ఇంధనం ఆదా అవుతుంది.పాలకులు మారినా... రోడ్డు మారకపాయే !ప్రభుత్వం మారినా, పాలకులు మారిన ఈ రోడ్డు మారకపాయేనని ఆవేదన నెలకొంది. ఈ రోడ్డు నిర్మాణం కొరకు గత ప్రభుత్వంలో అధికారులు, ఎమ్మెల్యేలకు అనేకసార్లు విన్నపించినా ప్రయోజనం లేకపోయిందని మన్నెగూడెం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే వచ్చిన ప్రతిసారి వినతిపత్రాలు ఇవ్వడం, తమ కష్టాలు చెప్పుకోవడంతోనే కాలం గడిచి పోయిందని వారు పేర్కొన్నారు. ఇప్పుడు ప్రభుత్వం మారి, పాలకులు మారినా తమ సమస్య మాత్రం అక్కడే ఉండిపోవడంతో ప్రజల్లో నిరాశ వ్యక్తమవుతోంది.ఎన్నికల్లో హామీలు.. గెలిచాక నిరీక్షణే!ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చిన ప్రతి ప్రజాప్రతినిధి "తాము గెలిస్తే సాధ్యమైనంత త్వరగా ఈ రోడ్డును పూర్తి చేస్తాం" అని హామీలు ఇవ్వడం పరిపాటిగా మారింది. గెలిచిన తరువాత రోడ్డు గురించి అడిగితే, "తొందరలోనే పనులు అయ్యేటట్టు చూస్తాం" అనే పాత మొక్కుబడి సమాధానమే వస్తుందని స్థానిక ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటివరకు ఒక్క అడుగు రోడ్డు నిర్మాణం కూడా జరగలేదని వారు విమర్శిస్తున్నారు. కబ్జాల రూపంలో మరో సమ!్యతారు రోడ్డు నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు, ప్రస్తుతం ఉన్న రోడ్డు కూడా ఇరువైపులా అక్రమ కబ్జాలకు గురవుతుండటం మరో సమస్యగా మారింది. ఉన్న రోడ్డు సన్నబడి ప్రయాణానికి ఆటంకం కలుగుతోందని స్థానికులు చెబుతున్నారు.ప్రజల ముక్తకంఠ డిమాండ్ ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి, మన్నెగూడెంతక్కలపల్లి రోడ్డు సమస్యను పరిష్కరించాలని, తక్షణమే తారు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆ ప్రాంత ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. అలాగే, రోడ్డును ఆక్రమించిన కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



## ఏటూర్‌నాగారం వార్త

# రవాణా రంగం కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

### సి ఐ టి యు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ .




**ప్రభాతవార్త ఏటూరు నాగారం నవంబర్ 9** ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ కార్మికులైన ఆటో, టాటా మ్యాజిక్, గూడ్స్, లారీ, కారు తదితర వాహనాల డ్రైవర్ల అందరికీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. మండల కేంద్రంలో కొప్పుల రఘుపతి అధ్యక్షతన సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ హాజరై మాట్లాడుతూ రోడ్డు భద్రత పేరుతో మోటారు వాహనాల చట్టం 1988 సవరణలు తీసుకొచ్చి జరిమాణాలు విపరీతంగా పెంచారని అదేవిధంగా చిన్న పొరపాట్లకి శిక్ష కాలం కూడా పెంచినారని వీటిని కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతి ఆటో, టాటా మ్యాజిక్, కారు , టాటా ట్రాలీలకు అడ్డాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రమాద బీమా సౌకర్యం, ఈఎస్ఐ సౌకర్యం కార్మికులందరికీ కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అడవిలో పెట్టిన టోల్గేట్ చార్జీల నుండి స్థానిక వాహనాలకు మినహాయింపు నివ్వాలని అన్నారు. ఉపాధి కోసం డ్రైవింగ్ చేసుకుని బ్రతుకుతున్న రవాణా రంగ కార్మికులపై చీటికిమాటికి జరిమానాలు ఫైన్లు విధించడం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎండి దావూద్, జహీర్ అహ్మద్, రామ్మూర్తి, జలంధర్ రెడ్డి, ఓం ప్రకాష్, గోపి, అష్రఫ్, రంజిత్, హరినాథ్, చిరంజీవి, కిష్టయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కోదండ రామాలయంలో కార్తీక వనభోజనాలు

గోవిందరావుపేట ప్రభాతవార్త.



మండల కేంద్రంలో కార్తీక మాసం సందర్భంగా ఆదివారం శ్రీ కోదండ రామాలయంలో ఉసిరి చెట్టు కింద కార్తిక వనభోజనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసంలో గత చాలా సంవత్సరాల నుంచి కార్తీక ఉసిరి వనభోజనాల కార్యక్రమాలను ఆలయ అధ్యక్షుడు పెండం శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆ సంప్రదాయ పద్ధతిలోనే కార్తీక వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పెండెం శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేసినందుకు అందరికీ శ్రీకాంత్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. కార్తీక మసంలో ఉసిరి చెట్టు కింద వనభోజనాల కార్యక్రమును నిర్వహించడం ద్వారా భక్తులకు స్వామివారి కృపా కటాక్షములు లభిస్తాయి అన్నది ఇక్కడి భక్తజన నమ్మకం దానిలో భాగంగానే ఆయన కార్తీక మాస ఉసిరి వనభోజనాల కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు.

# కా..చంద్రపుల్లరెడ్డి త్యాగం చిరస్మరణీయం

భారత విప్లవం కై ప్రతిఘటన పోరాట పంథ యే సరియైన మార్గం.
మోడీ బ్రాహ్మణీయ హిందుత్వ పార్లమెంటరీ ఫాసిజంను ప్రతిఘటిద్దాం.

*నవంబర్ 9, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*






భారత విప్లవద్యమంలో అమరులైన అమరవీరులందరిని స్మరిస్తూ నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల సంస్మరణ సభల సందర్భంగా, అదేవిధంగా ఈరోజు భారత విప్లవోద్యమ అగ్రగణ్యుడు, సిపిఐ (ఎంఎల్) ప్రధాన కార్యదర్శి అమరుడు కా..చంద్ర పుల్లారెడ్డి 41 వర్ధంతి సందర్భం గా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో హరిత, కాకతీయ గ్రాడ్ హోటల్ లో కా..చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభ ని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు కె విశ్వనాథ్ అధ్యక్షతన నిర్వహించటం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటి సభ్యుడు కా..బి భాస్కర్ కా..చంద్ర పుల్లారెడ్డి చిత్రపటానికి పూల వేసి విప్లవ జోహర్లు అర్పించారు. అనంతరం కా..చంద్ర పుల్లారెడ్డి మరియు భారత విప్లవ ఉద్యమంలో అమరులైన అమరవీరులందరికి విప్లవ జోహార్లు అర్పిస్తూ సభా ప్రాంగణంలో మన దేశాలు మోనం పాటించడం జరిగింది. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు బి భాస్కర్ మాట్లాడుతూ కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి విద్యార్థి దశలోని బ్రిటీష్ వ్యతిరేక పోరాటంతో ఉద్యమాల బాట పట్టడం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన శాసనసభ్యుడిగా కూడా పని చేశాడా కా..చంద్ర పుల్లారెడ్డి చరిత్ర పోరాటాల చరిత్ర. అణ్యావర్గ దోరణలకు పార్లమెంటరి పంథకు, అవకాశవాద, మితవాద, అతివాద, రాజకీయాలకు వ్యతిరేకంగా రాజిలేకుండా పోరాటం చేసి ఓడించాడు. సిపిఐసిపియం రివిజనిస్టు, నయా రివిజనిస్టు విదానాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి సరైన పంథాను మార్క్సిస్టు దృక్పథంతో నిర్మించి విప్లవ ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోయాడు. తెలంగాణ రైతాంగ పోరాటాన్ని నాశనం చేసి నీరుగార్చి నెహ్రూ కాంగ్రెస్ ప్రభుత్వానికి తలొగ్గిన సి.పి.ఐ. సి.పి.యం. రివిజనిస్టు, నయా రివిజనిస్టు నాయకత్వన్ని ఎండగట్టి వారి మితవాద రాజకీయాలను పార్లమెంటరీ పంథాను ఓడించాడు. అడవి ఉద్యమాన్ని నిర్మించారు. ముందుకు తీసుకుపోయారు. మార్క్సిజం, లెనినిజం, మావో ఆలోచన విదానాన్ని భారతదేశం యొక్క నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించి ప్రతిఘటన పోరాట సూత్రాన్ని ముందుకు తీసుకువచ్చాడు. అడవి ప్రాంతంలో గిరిజనులను, గిరిజనేతరులను చైతన్య పర్చి భూస్వామ్య, పట్వారి, అటవి అధికారుల దోపిడికి వ్యతిరేకంగా పోరాటాలు చేపట్టాడు. గిరిజనుల జీవన విదానాన్ని మార్చివేశాడు. గోదావరిలోయ ప్రతిఘటన ఉద్యమం అడవి ప్రాంతం నుండి మైదాన ప్రాంత జిల్లాలకు విస్తరించింది. ప్రతిఘటన ఉద్యమంలో లక్షలాది ఎకరాల పోడు భూములు గిరిజనులు స్వాధీనం చేసుకోగలిగారు. మైదాన ప్రాంతంలో ప్రజల మోలిక సమస్యల పరిష్కారంకై పోరాటలు నిర్మించింది. భారత విప్లవోద్యమనికి దారి చూపిన కా..చంద్ర పుల్లారెడ్డి పశ్చిమ బెంగాల్లో గుండెపోటుతో 1984 నవంబర్ 9 న అమరత్వం పొందారు. తాను మరణించినప్పటికీ నేటికీ తాను నిర్మించిన గోదావరిలోయ ప్రతిఘటన పోరాటం అనేక నిర్బంధకాండల మధ్య కొనసాగుతుంది. దేశంలో నేడు మోడీ షా ల నాయకత్వాన కొనసాగు తున్న బ్రాహ్మణీయ హిందుత్వ పార్లమెంటరీ పాసింజం ఒక అప్రకటిత ఎమర్జెన్సీ అని బడ కార్పొరేట్లకు, భూస్వాములకు ఊడిగం చేస్తూ భారతదేశ సహజ సంపదను కార్పొరేటర్లకు అప్పగించేందుకు మధ్యభారతంలో నర మేధాని కొనసాగిస్తున్నారని, ప్రశ్నించే ప్రజలను మేధావులను అర్బన్ నక్సలైట్లుగా కోరుకుంటూ ప్రజా ఉద్యమాలపై నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారు అని ప్రభుత్వ రంగ అన్ని రకాల సంస్థలను కార్పోరేట్లకు అప్పగించి ఈ దేశ యువతకు ఉపాధి లేకుండా చేసిందని కార్పొరేటర్ అనుకూల నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతు వెన్ను విరిచారని ఈ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ప్రతిఘటన ఉద్యమాలను తీవ్రతారం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సభలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు మొగిలి ప్రతాప్ రెడ్డి, వరంగల్ నగర కార్యదర్శి నున్న అప్పారావు, భద్రాద్రి జిల్లా కార్యదర్శి కొమరం సత్యనారాయణ, పి.ఓ.డబ్ల్యు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎం సరళ, బి సుభద్ర, పి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎం వెంకట్ రెడ్డి, ఎ సాంబ లు ప్రసంగించారు నాయకులు గ్రేటర్ కార్యదర్శి విజయ్, కె సురేందర్, రాంమూర్తి, ఉపెందర్, రంజింత్, గణేష్, వంశీ, ముషరప్, రవి తదితరులు పాల్గొన్నారు.




## బాలల చిత్ర కళా ప్రదర్శనను ప్రారంభించిన ప్రముఖ ఇంజనీర్ సూర్య

మాస్టర్ జి విద్యాసంస్థల చైర్మన్ సుందర్ రాజ్

*యాదవ్నవంబర్ 9, ప్రభాతవార్త,*



హన్మకొండ టౌన్ :కాకతీయ కళాపీఠం వరంగల్ ఆధ్వర్యంలో బాల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్రకళ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క కుమారుడు ప్రముఖ ఇంజనీర్ సూర్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మాస్టర్ జి విద్యాసంస్థల చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఎగ్జిబిషన్ను తిలకించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ జి హై స్కూల్ కిషన్ పుర వైస్ ప్రిన్సిపాల్ రాధిక, కాకతీయ కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీధర్ రాజు, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, కాకతీయ కళాపీఠం ఉపాధ్యక్షురాలు సుశీల స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీత, నిర్వాహకులు సునీల్, కుమార్, పల్లవి, అచ్చ సుదర్శన్ స్టేట్ అవార్డు గ్రహీత, రమేష్ మ్యాస్ ఉపాధ్యాయులు, లయన్ పద్మజ దేవి, మంజుల, కిడ్స్ ఇంజనీరింగ్ కాలేజ్ మ్యాస్ ప్రొఫెసర్ డాక్టర్ వి. ఆనంద్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. శనివారం నిర్వహించిన సామాజిక అంశాలపై విద్యార్థులు పెయింటింగ్ చేసిన 177 చిత్రాలను మాస్టర్ హైస్కూల్లో కి7స్ కిషన్ పుర లో ప్రదర్శించినారు. ఈరోజు నిర్వహించిన మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్టు మరియు క్విజ్ పోటీలలో సుమారు 30 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నారాయణ విద్య సంస్థల ఘనంగా జోనల్ స్పోర్ట్స్ మీట్

*నవంబర్ 9 కాజిపేట్ మండల్ (ప్రభాత వార్త)*



ఓటమి..! గెలుపుకు తొలిమెట్టు ఏ సి పి ప్రశాంత్ రెడ్డిముఖ్య అతిధిగా కాజాపేట ఏ.సి.పి ప్రశాంత్,ఎం.ఇ.ఓ నెహ్రూ నాయక్విద్య సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ రిజ్వానా ఇమ్రాన్కాజిపేట్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని నారాయణ పాఠశాలలో ఘనంగా వరంగల్ జోనల్ స్థాయిలో నారాయణ ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ సి పి ప్రశాంత్ రెడ్డి, ఎం ఇ ఓ నెహ్రూ నాయక్, వరంగల్ జోనల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రిజ్వానాఇమ్రాన్,హాజరైనారు.ఈ సందర్భంగా ఏ సి పి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.క్రీడలు కేవలం శారీరక బలాన్ని మాత్రమే కాకుండా, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు, సమయస్ఫూర్తి ని కూడా నేర్పుతాయని క్రీడలు మనల్ని ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా, ఒత్తిడిని తగ్గించి మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని,క్రీడలలో గెలుపోటములు సహజం, కానీ గెలిచినపుడు సంతోషించడం,నిరాశ చెందకుండా మళ్ళీ ప్రయత్నించడం, ఆటలో నిజమైన స్ఫూర్తిని ప్రదర్శించడం ముఖ్యమని అన్నారు.ఎం.ఇ.ఓ నెహ్రూ నాయక్ మాట్లాడుతూనేటి యువత క్రీడలలో రాణించడం చాలా అవసరమని క్రీడలలో పాల్గొనడం ద్వారా భారతదేశం క్రీడా రంగంలో ఎదగడానికి సహాయపడుతుందని నేటి క్రీడా పోటీలలో పాల్గొనే ప్రతి ఒక్కరికి నా అభినందనలు. గెలిచినా, ఓడినా అందరూ క్రీడా స్ఫూర్తితో ప్రదర్శించాలని అన్నారు. అనంతరం విజేతలకు ఎ.సి.పి. పి. ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాలల ప్రిన్సిపాల్ లు అలేఖ్య,తేజవత్ అనిత, ఫర్హాన, మమత, జోనల్ కో ఆర్డినేటర్ లు ఆకుల సాయికృష్ణ, శ్యామల, శిరీష, అకడమిక్ డీన్ లు రాజశేఖర్, రాకేష్, విక్రమ్, నరేష్, సాఫ్ట్ స్కిల్ ఉపాధ్యాయులు వీణాకుమారి సాయి చరణ్, ఏ ఓ లు ఆదిల్, చేరలు, అన్వార్, రాజ్ కుమార్పి.ఇ.టి. లు ఘనశ్యాం, మహేష్, శ్రవణ్, బాలకృష్ణ, నాలుగు బ్రాంచ్ ల విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఎస్సీ వర్గీకరణ రద్దుచేసి రిజర్వేషన్ 20 పెంచాలి

*నెల్లికుదురు, నవంబర్ 9, ప్రభాతవార్త*




ఎస్సీ వర్గీకరణ రద్దుచేసి, రిజర్వేషను శాతం పెంచాలని చేపట్టిచేపట్టిన హలో మాల.. ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిజాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికిజాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్ తో కలిసి ఆయన మాట్లాడుతూ.... భారత పార్లమెంట్ కు డా,,బీ.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని, అసంఖ్య బద్ధంగా చేసిన ఎస్సీ వర్గీకరణ రద్దు చేసి ఎస్సీ రిజర్వేషన్ శాతాన్ని 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా కోశాధికారి సంద అనిల్ జిల్లా నాయకులు ఆశోద యాకూబ్ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి ఎనమాల రాకేష్ అద్దంకి యువసేన మండల అధ్యక్షులు బాణాల సంజీవ మండల ఉపాధ్యక్షులు మయ్య రాంబాబు సీనియర్ నాయకులు బేతమల్ల వెంకటయ్య మయ్య వెంకన్న గార రామచంద్రు గార సమ్మయ్య గార ఉపేందర్ గార వెంకన్న బెతమల్ల రమణ మయ్య యాకయ్య గార సాయిలు మయ్య సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు

## మండల ఆర్యవైశ్య అధ్యక్షుడిగా చంద్రశేఖర్ గుప్తా

*భీమదేవరపల్లి నవంబర్ 9 ప్రభాతవార్త:*

భీమదేవరపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్త ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం రోజున హనుమకొండ జిల్లా పర్యవేక్షకులు కొనిశెట్టి మునీందర్, అంచురి వెంకటరాజం ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి అనంతరం గౌరవ అధ్యక్షులుగా అంచురి సదానందం, ఉపాధ్యక్షులుగా గమ్ము శ్రీనివాస్ భూపతి విజయ్ ప్రధాన కార్యదర్శిగా అంచూరి వెంకటరాజం సహాయ



కార్యదర్శిగా బళ్ళురమేష్, ప్రచార కార్యదర్శిగా నాగవల్ల పూర్ణచంద్ర , కోశాధికారి, కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

# ఉచిత న్యాయ సేవా చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి

## న్యాయ సేవాధికార సంస్థ ప్రతినిధి పి.శ్రీనివాసరావు

వరంగల్ క్రైం నవంబర్ 9 ప్రభాతావార్త



ఉచిత న్యాయ సేవలను అందించడానికి చట్టాలు ఉన్నాయని న్యాయ సంబంధిత విషయాలపై అవగాహన కలిగి ఉండాలని న్యాయ సేవాధికార సంస్థ ప్రతినిధి పి.శ్రీనివాసరావు అన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ కార్యదర్శి యం.సాయి కుమార్ ఆదేశాల మేరకు ఆదివారం మామునూరులోని మహాత్మ జ్యోతిభా ఫూలే రెసిడెన్షియల్ స్కూల్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ( ఎన్.ఎ.ఎల్.ఎస్.ఎ ) సమాజం లోని బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సేవలను అందించడానికి, చట్టాలు, న్యాయ సంబంధిత విషయాలపై అవగాహన కల్పించేందుకు వివాదాలను సామరస్యంగా పరిష్కరించు కోవడానికి లోక్ అదాలత్ లనునిర్వహిస్తాయని తెలిపారు. విద్యార్థులు ప్రాథమిక హక్కులు విధులు గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ చట్టాల గురించి వివరించి, న్యాయ సేవాధికార సంస్థ విధులు, ముఖ్య ఉద్దేశాలు, లక్ష్యాలను గురించి తెలిపారు. ప్రజలకు న్యాయ సేవలు సులభంగా అందించేందుకు, చట్టాలపై అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. న్యాయ సేవా సంస్థల స్కీముల గురించి ప్రజలకు అవగాహన కల్పించి, వారికి లబ్ది కలిగేలా న్యాయ సేవాధికార సంస్థలు కృషి చేస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేపించి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మామునూర్ సబ్ ఇన్స్పెక్టర్ టి.శ్రీకాంత్, ప్రిన్సిపాల్, సిబ్బంది స్వరూప, రజిత రేణుక తదితరులు పాల్గొన్నారు.

# మానుకోటలో సిపిఐ ఉద్యమాన్ని బలోపేతం చేయాలి

## -జాతీయ కౌన్సిల్ సభ్యుడు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



మహబూబా బాద్ ప్రాంతంలో సిపిఐ పార్టీని మరింత బలోపేతం చేయాలని సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా మహబూబాబాద్ జిల్లాకు రావడంతో జిల్లా కార్యదర్శి బి.విజయసారథి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఖమ్మంలో ఐదు లక్షలమందితో జరిగే సిపిఐ శతాబ్ది సభను జయప్రదం చేయాలన్నారు. ఈ ప్రాంతంలో పార్టీ బలోపేతానికి తమవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అజయ్‌సారథిరెడ్డి, నల్లు సుధాకర్ రెడ్డి, కట్టబోయిన శ్రీనివాస్, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, వెంకన్న, రాజన్న, శేఖర్, శ్రీను, వెంకన్న, మహేందర్, రవి, శ్రావణ్, ఫాతిమా, వీరన్న, లింగ్య, రవీందర్, అశోక్, ప్రవీణ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న సినీహీరో

వరంగల్ సిటీ నవంబర్ 9 ప్రభాతవార్త

తెలంగాణ ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ భద్రకాళి దేవస్థానం ఆలయానికి తెలుగు సినీ హీరో రాజ్ తరుణ్ ఆదివారం దర్శించు కున్నారు. ఆలయ సూపరిడెంట్, ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ ఓరుగంటి పూర్ణ తోనుపునూరి వీరన్న అమ్మవారి సన్నిధిలో పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం అర్చకులు ఆశీర్వచనం తీసుకున్నారు ఈ సందర్భంగా హీరో రాజ్ తరుణ్ మాట్లాడుతూ కాకతీయుల ఆరాధ్య దైవం ఉన్నటువంటి ఓరుగల్లు భద్రకాళి అమ్మవారిని సందర్శించుకుని పూజా కార్యక్రమాలలో నిర్వహించడం సంతోషకరంగా ఉందని తెలిపారు ఆలయ సిబ్బందికి డైరెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు



# మృత కుటుంబాలకు మున్నూరుకాపు సంఘం చేయూత

సంగెం, నవంబర్ 9, ప్రభాతవార్త



మున్నూరుకాపు కుల బాందవ్యులకు ఆపద్భాందవుడు లాంటి ఒక మంచి సుచలాత్మకమైనటువంటి మానవీయుత దృక్పథంతో ఆపద్భాందవ్ లాంటి పథకం చేపట్టి మున్నూరుకాపు కుల బాంధవ్యుల మృత కుటుంబాలకు మున్నూరుకాపు సంఘం ద్వారా ఆర్థిక సహాయం చేయడం వారి కుటుంబాలకు అన్ని విధాలుగా చేయూతనందిస్తూ సహాయ సహకారాలు అందిస్తున్న సంఘం. వివరాల్లోకి వెళితే సంగెం మండల పరిధిలోని తీగరాజుపల్లి గ్రామంలో గత 35 సంవత్సరాల క్రితం మున్నూరుకాపు కుల సంఘం స్థాపితంలో భాగంగా 2012లో సంఘం రిజిస్ట్రేషన్ చేసుకొని నాటి నుండి మున్నూరుకాపు కుల సేవా సంఘంతో ప్రాచుర్యంలోకి వచ్చింది. సంఘం పేరులోనే నిమిడీకృతమై ఉన్న సేవా అనే పదము ఒక మహోన్నతమైన యజ్ఞం లాంటిది. ఈ యజ్ఞం ద్వారా ఒక మంచి సుచలాత్మకమైన మానవీయుత సేవా దృక్పథంతో గత పది సంవత్సరాల నుండి తీగరాజుపల్లి గ్రామంలో మున్నూరుకాపు మృత కుటుంబాలకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మొదలుకొని రెండు లక్షల వరకు చేయూతనందిస్తుంది. ఈ నేపథ్యంలోనే ఇటీవల ఆరు రోజుల క్రితం తీగరాజుపల్లి గ్రామానికి చెందిన రంగరాజు సురేష్ గుండెపోటుతో మృతిచెందగా ఆదివారం రోజున మున్నూరుకాపు కుల సేవా సంఘం అధ్యక్షులు సోలగూడి ప్రమోద్‌పటేల్ సమక్షంలో మృతుడి తనయుడి రంగరాజు నిఖిల్ కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ సంఘం ఔన్నత్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రంగరాజు నర్సింహస్వామి పటేల్, తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సంఘం నాయకులు రంగరాజు రత్నాకర్‌రావు పటేల్, తీగరాజుపల్లి గ్రామ మున్నూరుకాపు సంఘం మాజీ అధ్యక్షులు రంగరాజు శ్రీహరి పటేల్, మున్నూరుకాపు కుల సేవా సంఘం ఉపాధ్యక్షులు రంగరాజు శ్యామ్‌సుందర్ పటేల్, ప్రధాన కార్యదర్శి మహేష్ చంద్రపటేల్, సహాయ కార్యదర్శి సోలగూడి ప్రవీన్‌పటేల్, కోశాధికారి సోలగూడి రామకృష్ణపటేల్, రంగరాజు రాజుపటేల్, రంగరాజు అశోక్‌పటేల్, రంగరాజు గంగాధర్ రావుపటేల్, సంఘ కమిటి నాయకులు సోలగూడి మోహన్‌పటేల్, రంగరాజు ప్రభాకర్‌పటేల్, సోలగూడి వెంకటేశ్వర్లు పటేల్, సోలగూడి బాపురావుపటేల్, రంగరాజు బిక్షపతిపటేల్, రంగరాజు శ్రీనివాస్‌పటేల్, రంగరాజు ప్రేమ్‌సుందర్‌పటేల్, రంగరాజు అనిల్‌పటేల్, అడ్డూరి శ్యామ్‌సుందర్ పటేల్, రంగరాజు శశిధర్‌పటేల్, రంగరాజు కృష్ణపటేల్, అడ్డూరి ఇందిర, తదితర మున్నూరుకాపు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# నవోదయ విద్యా కేంద్రం లో రక్తదాన శిబిరం హాజరైన ఎంపి బలరాం నాయక్

వరంగల్ సిటి నవంబర్9 ప్రబాతవార్త



ఖిలా వరంగల్ మండలం మామునూరు లోని జవహర్ నవోదయ విద్యా కేంద్రం నందు జె ఎన్ వి వరంగల్ అలుమ్ని అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు.మేఘ మెడికల్ మరియు రక్తదాన శిబిరానికి నవోదయ ప్రిన్సిపాల్ బి పూర్ణిమ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ ఈ లోకంలో అన్ని దానాలు కన్న అన్నదానం ఎంత ముఖ్యమో ఇప్పుడున్న పరిస్థితుల్లో రక్తదానం కూడా ముఖ్యమైనది అన్నారు.అనంతరం ఎంపి బలరాం నాయక్ ,స్థానిక 43వ డివిజన్ కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్ లను నవోదయ ప్రిన్సిపాల్ బి పూర్ణిమ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జవహర్ నవోదయ స్టాఫ్ టీచర్స్ డాక్టర్స్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్పి పార్టీలో పలువురు చేరిక

భూపాలపల్లి రూరల్, నవంబర్ 9, ప్రభాతవార్త:



తెలంగాణ రాజ్యాధికార పార్టీలో భూపాలపల్లి మండలం నేరేడుపల్లి గ్రామం నుండి పలువురు యువకులు చేరారు. వారికి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ టి ఆర్ పి పార్టీ బీసీల కోసం చేస్తున్న పోరాటంకు నచ్చి పార్టీలోకి చేరడం జరిగిందని క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో నా వంతు కృషి చేస్తానని పార్టీలో చేరిన బండి సునీల్ యాదవ్, యువకులు తెలిపారు. జిల్లా నాయకులు ఇనుగాల ప్రణయ్ రాజ్, గండు కరుణాకర్, సామల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

భూపాలపల్లి రూరల్, నవంబర్ 9, ప్రభాతవార్త:




భూపాలపల్లి జిల్లా కేంద్రంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. బర్త్డే కేక్ కట్ చేసి సెంటర్ లో ఉన్న చిరు వ్యాపారులకు కేకును పంచారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టేవాడ సురేష్ మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలో అలుపెరుగని శ్రామికుడు నిస్వార్థనేత నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల పక్షాన పోరాడే కల్మషం లేని మనసున్న నేత ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అని పేద బడుగు బలహీన వర్గాల ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించడంలో ఎప్పుడు ముందు ఉండడం జరుగుతుందని వారు నిండు నూరేళ్లు జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యూ ఐ జిల్లా ఉపాధ్యక్షులు ప్రేమ్ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు అఖిల్, తిలక్ చారి తదితరులు పాల్గొన్నారు.

## కురుమసంఘం పదవినుంచి ఆలేటిసిద్దిరాములును తొలగింపు

### - ప్రకటించిన సంఘం నేతలు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
జిల్లా కురుమ సంఘం జిల్లా ఉపాధ్యక్ష పదవి నుండి ఆలేటి సిద్దిరాములను తొలగించినట్టు సంఘం నేతలు ఆదివారం ఒక ప్రకటనలో ప్రకటించారు. ఇకపై ఆయనకు సంఘంతో ఎటువంటి సంబంధం ఉండదని జిల్లా కమిటీ స్పష్టంచేసింది.రాష్ట్ర ఉపాధ్యక్షులు సేవెల్లి సంపత్, జిల్లా అధ్యక్షుడు కంచె రాములు, ప్రధాన కార్యదర్శి జాయ మల్లేశ్ సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వారు పేర్కొన్నారు. కురుమ సంఘాన్ని భ్రష్టు పట్టించే విధంగా వ్యాఖ్యలు చేయడమే కాకుండా, రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఒగ్గుకళా ప్రావీణ్యులు, ఒగ్గుకళా సామ్రాట్ దివంగత డాక్టర్ చుక్క సత్తయ్య విగ్రహ ఏర్పాటు సందర్భంగా, ఒగ్గు పూజారులను, జనగామ పట్టణ కమిటీ ప్రతినిధులను దుర్భాషలాలతో అవమానపరిచిన ఆలేటి సిద్దిరాములుపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నామని తెలిపారు.సంఘ గౌరవానికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించినందున ఆయనను జిల్లా ఉపాధ్యక్ష పదవి నుండి, అలాగే జిల్లా కమిటీ నుండి పూర్తిగా తొలగించామని నేతలు స్పష్టం చేశారు. ఇకపై ఆయనకు జిల్లా కురుమ సంఘంతో ఎటువంటి సంబంధం ఉండదని ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

## ఘనంగా చుక్క సత్తయ్య విగ్రహ ఏర్పాటు మహోత్సవం

జనగామ టౌన్, నవంబరు 9 ప్రభాతవార్త :
జనగామ జిల్లా కేంద్రంలోని కళ్లెం రోడ్డు కమాన్ పక్కన ఒగ్గుకళా ప్రవీణులు, ఒగ్గుకళా సామ్రాట్, కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ చుక్క సత్తయ్య 8వ వర్ధంతిని పురస్కరించుకొని విగ్రహఏర్పాటు మహోత్సవ కార్యక్రమాన్ని సబ్బండ వర్గాలు, కళాకారుల జేజేల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా చుక్క సత్తయ్య ఒగ్గుకలకు చేసిన సేవలను కొనియాడారు. 8వేల యువకళాకారులను తీర్చిదిద్దిన ఆది గురువు డాక్టర్ చుక్క సత్తయ్య నేటి కళాకారులకు చిరస్మరణీయులు అని, ఆయన జన్మదినం 29 మార్చ్, 2026 రోజున చుక్కా సత్తయ్య విగ్రహం ప్రభుత్వ పెద్దల చేతులమీదుగా ఆవిష్కరణ ఉంటుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కురుమసంఘం ఉపాధ్యక్షులు సెవెల్లి సంపత్, జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేష్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బాల్దే మల్లేశం, జూకంటి శ్రీశైలం, కోపా అధ్యక్షులు కడకంచిమధు, కోశాధికారి ఏంద్రు వైకుంఠం, కేమిడి ఉపేందర్, లింగాలఘనపూర్ కురుమ సంఘం మండలఅధ్యక్షులు బండ చంద్రమౌళి, జనగామ జిల్లా ఒగ్గుసంఘం అధ్యక్షులు బండి వీరస్వామి, ప్రధాన కార్యదర్శి జంగిడి సిద్దులు, మహిళా బోనాల కోలాటం జనగామ జిల్లా



స్టీరింగ్ కమిటీ ఆడబిడ్డలు, గౌరవ సలహాదారులు చౌదరిపల్లి రోశయ్య, బంద్రు సత్తయ్య, జనగామ కుమ్మరి సంఘం అధ్యక్షులు నిడిగొండ రాజశేఖర్, కులపెద్దలు తాండూరు కేశవులు, నిడిగొండ రాములు, పాలబిందెల రమేష్, కవి కడకంచి పాపయ్య, కోశాధికారి బండి ప్రవీణ్, నెల్లుట్ల పెద్ద కురుమ కడకంచి ఆంజనేయులు, ప్రచార కార్యదర్శి బర్లఅనిల్ కుమార్, లింగాలఘనపూర్ మండల అధ్యక్షులు చిన్నం శ్రీనివాస్, మండల గౌరవ సలహాదారులు చౌదరిపల్లి ఎల్లయ్య, చౌదరిపల్లి అంజయ్య, కార్యవర్గ సభ్యులు, నోముల ప్రభాకర్, బుగ్గ శ్రీనివాస్, బడికే శ్రీనివాస్, చౌదరిపల్లి మల్లయ్య, చౌదరిపల్లి ఉపేందర్, చౌదరిపల్లి ప్రవీణ్, చౌదరపల్లి ప్రశాంత్, బండ మల్లేష్, బర్ల భరత్, జనగామ మండల సలహాదారులు జాయ సత్తయ్య, బండారి చంద్రయ్య పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఘన విజయమే..

### - ప్రచారంలో పాల్గొన్న మాజీ మున్సిపల్‌చైర్మన్ వేమళ్ల

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ది ఘన విజయమేనని జనగామ జిల్లా కాంగ్రెస్ మాజీ మున్సిపల్ చైర్మన్ వేమల్ల సత్యనారాయణ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికలో భాగంగా ఆదివారం ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు





జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుకోసం ఇంటింట ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుపై అత్యంత మెజారిటీ ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి విశేష కృషి జరుగుతోందని తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరవుతున్నాయని, అన్ని ప్రాంతాల్లో లబ్ధిదారులకు సన్న బియ్యం అందజేసేందుకు రేషన్ షాపులు ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్‌కు దక్కిందన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. ప్రచార కార్యక్రమంలో టీపీసీసీ మైనార్టీ విభాగం వైస్‌చైర్మన్, న్యాయవాది జమాల్‌షరీఫ్, జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పరిశీలకుడు, స్థానిక నాయకులు, కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు.

## శ్రీవిద్య జన్మదినం సందర్భంగా అన్నదానం

జనగామ కల్చరల్, నవంబరు 9 ప్రభాతవార్త :
ముత్త శ్రీ విద్య పుట్టినరోజు సందర్భంగా భర్త సతీష్ తల్లిదండ్రులు పజ్జూరి అరుణ-రాజు జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గ్రీన్ మార్కెట్ ప్రాంతాల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు జనగామ రైల్వేస్టేషన్ వద్ద బీహార్ వలస కార్మికులకు, నిరాశ్రయులకు ఒక పూట ఆకలిని తీర్చి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపించారు. ఈసందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మణికుమార్, ప్రధాన కార్యదర్శి వంగభీమ్ రాజు మాట్లాడుతూ ముత్త శ్రీవిద్య పుట్టినరోజు సందర్భంగా అన్నదానం నిర్వహించిన కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఆకలితో ఉన్నవారికి గ్రీన్ మార్కెట్ పరిసర ప్రాంతాలలో నిరుపేద గుడిసె వాసులకు స్థానిక రైల్వే స్టేషన్ వద్ద బీహార్ వలస కార్మికులకు అన్నదానం ఒక పూట ఆకలిని తీర్చి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యులు కొయ్యడ రవి, తుంగ సతీష్, మద్దెల కార్తీక్, బింగి నర్సింహులు, మహమ్మద్ అఫ్రోజ్, క్రాంతి, పృథ్వీ, పండు, వివేక్, మోషేపాల్ పాల్గొన్నారు.



## జనగామ వార్త



## బీజేపీ ఎమ్మెల్యే గెలుపే లక్ష్యంగా ప్రచారంలో పాల్గొన్న పెరుమాండ్ల

స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు 9 ప్రభాతవార్త :
జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి



గెలుపే లక్ష్యంగా జనసేన తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ నేమూరి శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన బైక్ ర్యాలీలో ఎర్రగడ్డ ప్రాంతశక్తి కేంద్రఎన్నికల ఇంచార్జి, బీజేపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న) ముఖ్య నాయకులతో కలిసి పాల్గొని ప్రచారం చేశారు. ఈసందర్భంగా దీపక్‌రెడ్డికి అత్యధిక మెజార్టీతో ఓట్లువేసి గెలిపించాలని ప్రచారంలో కోరారు.

## 10న జరిగే బీసీల ధర్మపోరాట దీక్షను విజయవంతం చేయండి

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 9 ప్రభాతవార్త :
కాకతీయ యూనివర్సిటీ గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ నాగరాజు మాట్లాడుతూ ఈనెల 10నుండి 15వ తేదీవరకు ఎస్డీఎల్సీ మహాత్మ జ్యోతిరావు పూలే ప్రాంగణంలో బీసీల ధర్మపోరాట దీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఈ దీక్షలో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు ఉద్యోగులు, మేధావులు, కళాకారులు, అన్ని విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని ఈ దీక్షను విజయవంతం చేయాలన్నారు. ఈ బీసీల దీక్ష తెలంగాణ ఉద్యమ తరహాలో జరగబోతుందని, తెలంగాణ ఉద్యమం ఇదే ఓరుగల్లు గడ్డ పైన కాకతీయ యూనివర్సిటీలో పురుడు పోసుకుందని, అదే గడ్డ నుంచి బిసి రిజర్వేషన్ల సాధన కొరకై పోరాటం శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. ఇక్కడి నుంచే బీసీ ఉద్యమం కూడా ప్రారంభం అవుతుందన్నారు. అదే విధంగా విద్యార్థులతోనే ఏ ఉద్యమైనా బలోపేతం అవుతుందని తెలంగాణ రాష్ట్రసాధన కోసం ఆనాడు పిడికిలి బిగించి ఎందరో విద్యార్థులు త్యాగఫలితం మూలంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, అదే స్ఫూర్తితోనే నేడు బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగంలో మేమెంతో మాకంత వాటా దక్కేంతవరకు కూడా పోరాటం ఆపేది లేదని గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాటాన్ని ఉధృతం చేసి కేంద్రప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చే అంతవరకు బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలయ్యేంతవరకు పోరాటం కొనసాగుతుందని బీసీలకు రిజర్వేషన్లు చట్టబద్ధత చేసేంతవరకు, పోరాటాలు నిరంతరం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వంగాల సుధాకర్, సుమన్ రాజ్, అజయ్ సింగ్, గణేష్, రాజశేఖర్, అన్వేష్, నితిన్, సాయి వరుణ్, రోహిత్, రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం గొల్లకురుమల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- జీఎంపీఎస్ రాష్ట్ర**

**కార్యదర్శి ఉడత రవీందర్**

నర్సంపేట, నవంబర్ 9, ప్రభాతవార్త

ప్రభుత్వం గొల్లకురుమల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జీఎంపీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్ డిమాండ్ చేశారు. ఆదివారం నర్సంపేటలోని పద్మశాలి ఫంక్షన్ హాల్లో నాగరబోయిన సారంగం చెల్ల మల్లయ్య, మైల రాజు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వం గొర్రెల మేకల పెంపకం దార్ల పట్ల చిన్నచూపు చూస్తుందని వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ప్రభుత్వం గొల్ల కురుమలకు ఇచ్చిన



హామీలను వెంటనే నెరవేర్చాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు ఏళ్ల తరబడి గ్రామ సొసైటీ ఎన్నికలు నిర్వహించకుండా జాప్యం చేస్తున్నారన్నారు. వెంటనే గ్రామ సొసైటీ ఎన్నికలు నిర్వహించి జిల్లాల వారిగా యూనియన్లను విభజించి జిల్లా ఎన్నికల కూడా నిర్వహించాలని వారు ఈ సందర్భంగా కోరారు. గొల్ల కురుమల జీవితాలు మారాలంటే పోరాటాల శరణ్యమని, పోరాటం లేనిది గొర్రెల పెంపకం దారుల జీవితాలు బాగుపడమని ప్రభుత్వాలు పట్టించుకోని వారు అన్నారు. హక్కులు సాధించబడాలంటే పోరాటాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి బొల్లం అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.లింగయ్య, బోయిని నాగరాజు, గుండె లింగస్వామి, చందు మల్లేష్, బొడ్డు రవి, రాజుల పాటి సూరయ్య, భాష బోయిన శ్రీను, వంగ పురుషోత్తం, దాడి రాజు, పైడిపల్లి కొమురయ్య, బోళ్ళ భూపాల్, కోరే యాదగిరి, కుమార్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




## పేదల సొంతింటి కలను నెరవేర్చింది ఇందిరమ్మ రాజ్యం


నర్సంపేట, నవంబర్ 9, ప్రభాతవార్త



పేదల సొంతింటి కలను నెరవేర్చిన ఒకే ఒక్క ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆదివారం నర్సంపేట మండలం భాంజీపేట గ్రామంలో ఆరెల్లి రచన నవీన్ అనే లబ్ధిదారుడు ఇంటి నిర్మాణం పూర్తి చేయగా, నర్సంపేట మండల కేంద్రంలో మొట్టమొదటి ఇల్లు గృహప్రవేశానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి, లబ్ధిదారుని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లతో పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు. నియోజకవర్గంలో 3750 ఇండ్లు మంజూరు అయ్యాయని వివిధ దశలలో ఉన్నాయని అన్నారు. నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నర్సంపేట, నవంబర్ 9, ప్రభాతవార్త



నర్సంపేట పిఎసి సిఎస్ చైర్మన్ బొబ్బల రమణారెడ్డి తమ్ముడు శేఖర్ రెడ్డి రితీన్యల వివాహం దారక పేటలో ఎంఎఆర్ గార్డెన్స్ లో జరుగగా ముఖ్యఅతిథిగా గౌరవ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కరమే సిపిఐ ధ్యేయం

**-సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి ఎస్కే భాషుమియా**

నర్సంపేట, నవంబర్ 9, ప్రభాతవార్త

పేద, బడుగు, బలహీణ వర్గ ప్రజల సమస్యల పరిష్కరమే ధ్యేయంగా సిపిఐ పార్టీ నిర్విరామ కృషి చేస్తుందని సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి ఎస్.కే.భాషుమియా అన్నారు. ఆదివారం సిపిఐ నర్సంపేట మండల సమితి సమావేశం బాధరా బోయిన యాదగిరి అధ్యక్షతన మాదన్నపేట రోడ్డు సిపిఐ కాలనీలో జరిగింది. ఈ సమావేశంలో భాషుమియా మాట్లాడుతూ భారతదేశంలో సిపిఐ పుట్టి వంద సంవత్సరాలు గడుస్తున్నా సందర్భంగా ఖమ్మం నగరంలో 100 సంవత్సరాల ముగింపు సభను లక్షలాదిమంది జనముతో 40 దేశాల కమ్యూనిస్టు నాయకులు భారతదేశ కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఈ బహిరంగ సభలో పాల్గొంటున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా జాత కార్యక్రమాలను ప్రచార కార్యక్రమాలను నిర్వహించేందుకు జోడిగాట్ కొమురం భీం విగ్రహం దగ్గర నుండి బయలుదేరే జాత 20వ తారీకు నర్సంపేటకు చేరుకొనున్న సందర్భంగా పార్టీ ప్రజాసంఘాల నాయకులు సానుభూతిపరులు ప్రజలు ఘనమైన స్వాగతం పలకాలని ఈ జాతాలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి కలవేని శంకర్ గారు విచ్చేయుచున్నారని ఆయన అన్నారు. ఈనెల 12 13 తేదీలలో వరంగల్ లో జరుగు జనసేవా దళ్ జిల్లా శిక్షణ శిబిరాలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు అయితా యాకోబు, అక్క పెల్లి రమేష్, జిల్లా సమితి సభ్యులు గోవర్ధన్, మియాపురం దిద్ది పార్థసారధి, పాలక కవిత, ఒర్సు రాజు, జిల్లా నాయకులు పిట్టల సతీష్, గడ్డం యాకయ్య, నాగరాజు, కమ్మల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## పాపయ్యపేటలో బ్యాగులు పంపిణీ

చెన్నారావుపేట, నవంబర్ 9, ప్రభాతవార్త



మండలంలోని పాపయ్యపేట గ్రామంలో లబ్ధిదారులకు ఆదివారం బ్యాగుల చేపట్టారు. రేషన్ షాప్ లో నిత్యవసర సరుకులు పంపిణీ కోసం తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఫోటోలతో కూడిన బ్యాగులను జిల్లా కార్యదర్శి కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి గ్రామ అధ్యక్షుడు ఉప్పరి కొమురయ్యల చేతుల మీదుగా అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, మండల మైనార్టీ అధ్యక్షుడు అమీర్, గ్రామ ఉపాధ్యక్షుడు అబ్బదాసి సదాకర్, గ్రామ ప్రధాన కార్యదర్శి అన్నబోయిన అనిల్, యూత్ అధ్యక్షుడు మేడి సాయి, కోరే అశోక్, మేడి సంతోష్, అబ్బదాసి యాకయ్య, కన్నం కుమార్, అన్న కొమురయ్య, కంచ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులకు ఆశీర్వాదం

చెన్నారావుపేట, నవంబర్ 9, ప్రభాతవార్త



నూతన దంపతులను కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఆశీర్వదించారు. నర్సంపేట పిఏసిఎస్ చైర్మన్ బొబ్బాల రమణారెడ్డి సోదరుడు శేఖర్ రెడ్డి రితన్య వివాహం వేడుకలు జరిగాయి. ఇందులో పాల్గొన్న చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిద్దన రమేష్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిపి కేతిడివీరా రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, నల్లబెల్లి కాంగ్రెస్ నాయకుడు చార్ల శివారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

దుగ్గొండి, నవంబర్ 9, ప్రభాతవార్త



మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుక్క రమేష్‌లు ఆదివారం లబ్ధిదారుడు ఇమ్మడి రవి కు రూ:47,500/ రూపాయల చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి మాజీ సర్పంచ్ ఎర్రోళ్ళ బాబు, దుగ్గొండి వర్కింగ్ ప్రెసిడెంట్ క్లస్టర్ ఇన్చార్జి ఇంగోలి రాజేశ్వరరావు, దేశాయిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉత్తరేణి రాజబాబు, ఇమ్మడి గణేష్, కోట నవీన్, గాజుల నాగరాజు, చింతల భిక్షపతి, కంటేవాడ రాజేశ్వరరావు, గాజుల కొమరి, చింతల ఐలయ్య, తుత్తూరు నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బీఎన్ వారియర్స్ఆర్థిక సహాయం


నర్సంపేట, నవంబర్ 9, ప్రభాతవార్త



భోజ్యానాయక్ తండాలో మానవతా విలువలకు నిలయంగా, సేవా కార్యక్రమాల్లో ముందుంటూ బోజయనాయక్‌తండా వారియర్స్ సొసైటీ ఆదర్శంగా నిలుస్తోంది. తండాలో ఆదివారం భూక్య లక్ష్మి (96) అనే వృద్ధురాలు అనారోగ్యంతో శనివారం రాత్రి మృతిచెందగా వారి కుటుంబానికి బీఎన్ తండా వారియర్స్ సొసైటీ తరుపున రూ.10.000/ ఆర్థిక సహాయాన్ని అందించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

## చాపలబండ గ్రామంలో భగవద్గీత ప్రచారం

దుగ్గొండి, నవంబర్ 9, ప్రభాతవార్త



త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని చాపలబండ గ్రామంలో ప్రచార వాహనం ద్వారా త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు భగవద్గీత ప్రాముఖ్యతను వివరించి, ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలన్నారు. ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించుకోవడం ద్వారా చెడు నుంచి మంచికి, చీకటి నుంచి వెలుగుకు, అజ్ఞానం నుండి జ్ఞానం వైపు మానవ ప్రయాణం కొనసాగుతుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతంప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ అధ్యక్షురాలు, సభ్యులు కృష్ణవేణి, రజిత, విజయ లలిత, సుమలత ,సుష్మ, హేమలత, ధన్విశ్రా రవి, పాపక్క, వంశీ, జయసుధ, వీరస్వామి, నవ్య శ్రీ, స్వరూప ,రేఖ, ప్రేమలత, అనూష, హర్ష, ఆర్యవర్ధన్, సంతోష, సుధాకర్, హరికలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలు

**చిట్యాల, నవంబర్ 9 ప్రభాతవార్త :**



నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, పేదల పెన్నిధి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, బాణాసంచా పేల్చి కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని సివిల్ ఆస్పత్రిలో నీ రోగులకు పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ లు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు 18 గంటల పాటు పనిచేస్తూ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నట్లు చెప్పారు. గత బి ఆర్ఎస్ ప్రభుత్వ ఆయాములో 132 చెరువులు దిగిపోయా యని వాటికి మరమ్మత్తులు చేపట్టి రైతాంగానికి సాగునీటి సదుపాయం కల్పించిన గొప్ప నేత గండ్ర సత్యనారాయణ రావు అని కొనియాడారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, కార్యదర్శి చిలుకల రాజ కొమురయ్య, టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమరయ్య, డాక్టర్ కిషన్, సీనియర్ నాయకులు చిలుముల రాజమోళి, బుర్ర మల్లేష్ గౌడ్, గంగాధరి రవీందర్, శనిగరం మొగిలి, అశోక్, పుల్ల సమ్మయ్య, నరేష్, రాజు, కొర్రి సాంబశివుడు, మైసయ్య, శంకర్, గుర్రపు తిరుపతి గౌడ్, ఆకుల ఆదిరెడ్డి, అల్లం రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండలంలో జోరుగా గుట్కా, అంబర్ వ్యాపారం

## చోద్యం చూస్తున్న అధికారులు

## మామూళ్ల మత్తులో ఎన్ఫోర్స్మెంట్ అధికారులు

**చిట్యాల, నవంబర్ 9 ప్రభాతవార్త:**

ప్రభుత్వ నిషేధిత గుట్కా, అంబర్ ప్యాకెట్ల వ్యాపారం మండలంలో జోరుగా సాగుతుంది. వీటిని నియంత్రించాల్సి న అధికారులు మామూళ్ల మత్తులో కూ రుకుపోయి, దాడులు చేయకుండా నిద్రమత్తులో ఉన్నారని మండల ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రధాన కిరణా షాప్ లతో పాటు, పాన్ షాపుల్లో గుట్కా, అంబర్ ప్యాకెట్లను విచ్చలవిడిగా వ్యాపారస్తులు, అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని మండిపడుతున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలో 26 గ్రామపంచాయతీలలో గ్రామానికి 10 చొప్పున కిరాణా దుకాణాలు, పదుల సంఖ్యలో పాన్ షాప్ లు ఉన్నాయి . గత రెండేళ్లలో గుట్కా, అంబర్ ప్యాకెట్ల విక్రయాలకు కోర్టు అనుమతులు ఇచ్చింది. అయితే ప్రాణాంతకమైన గుట్కా, అంబర్ ప్యాకెట్ల ద్వారా యువత, ప్రజలు అనారోగ్యం బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని గ్రహించిన కోర్టులు వాటి విక్రయాలపై నిషేధం విధించాయి. ప్రభుత్వాల సైతం కోర్టు తీర్పుకు తలొగ్గి గుట్కా వ్యాపారాన్ని నిషేధించాలని ఆంక్షలు విధిస్తూ జీవోలను జారీచేశాయి. కోర్టు, ప్రభుత్వాల ఆంక్షలు పెడచెవిన పెట్టిన వ్యాపారస్తులు గుట్కా వ్యాపారాన్ని ప్రధాన అంశంగా మార్చుకొని వ్యాపారాన్ని విచ్చలవిడిగా కొనసాగిస్తున్నారనే ఆరోపణలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి. పోలీస్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు వీటిని నియంత్రించాల్సి ఉండగా, అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ మామూళ్ల మత్తులో పడి యువత, ప్రజల ప్రాణాలను హరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. క్యాన్సర్ కు దారి తీసే గుట్కా, అంబర్, పాన్ బార్ లాంటివి పూర్తిస్థాయిలో నిషేధించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మండలంలో జోరుగా సాగుతున్న గుట్కా వ్యాపారంపై సంబంధిత అధికారులు నిరంతరం దాడులు జరిపి, అక్రమ వ్యాపారాన్ని నిషేధించాలని వేడుకుంటున్నారు. ఇది కేవలం మండల వ్యాప్తంగా కాకుండా, జిల్లావ్యాప్తంగా జరుగుతున్న అక్రమ వ్యాపారంగా భావించి, దాడులను ముమ్మరం చేయాలని క్యాన్సర్ బాధ్యత కుటుంబాలు వేడుకుంటున్నాయి.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన గూట్ల తిరుపతి

**చిట్యాల, నవంబర్ 9 ప్రభాతవార్త:**

మండలంలోని జడల్ పేట గ్రామానికి చెందిన గుడిశాల విజేందర్ ఇటీవల అనారోగ్యాలతో మృతి చెందాడు. విషయం తెలుసుకో న్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ కామెడీ రత్నాకర్ రెడ్డి, స్థానిక నాయకులు రాజు, తదితరులు ఉన్నారు.



# ఘనంగా ఎమ్మెల్యే జిఎస్సార్ జన్మదిన వేడుకలు

## నాయకులు బాబురావు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**రేగొండ నవంబర్ 9 ప్రభాతవార్త :**



భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలను మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గుడ్ లైఫ్ స్కూల్ ఆవరణంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పుల్లూరి బాబురావు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని బాబురావు ప్రారంభించారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. రక్తదాన శిబిరంలో మండలంలోని సుమారు 50 మంది రక్తదానం చేశారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని 100 పడకల హాస్పిటల్ సిబ్బంది రక్తదాన శిబిరంలో రక్తాన్ని సేకరించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని హిమ బిందు వైద్య శిబిరంలో సిబ్బందితో కలిసి సేవలందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పుల్లూరి బాబురావు మాట్లాడుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం పూర్తి చేస్తున్నారని అన్నారు. నిరుపేదల కోసం నిరంతరం కష్టపడి పనిచేసే మనస్తత్వం వల్ల గండ్ర సత్యనారాయణరావు ఈ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలోని ప్రజల ఆశీస్సులు పొంది నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పకాల నరసయ్య, ఎన్ ఎస్ ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, కోటంచ ఆలయ చైర్మన్ ముల్కనూరు బిక్షపతి, నాయకులు మేడం ఉమేష్ గౌడ్, పున్నం రవి, ఎర్రబెల్లి రవీందర్ రావు, పటేమ్ శంకరయ్య, బల్గురి రాజు, చిగురు మామిడి కుమారస్వామి, మటిక సంతోష్, పాతపెల్లి సంతోష్, పొనగంటి వీరబ్రహ్మం, మేకల రవికుమార్, బండారి దేవేందర్, మేకల బిక్షపతి, మైస బిక్షపతి, ఏనుగు రవీందర్ రెడ్డి, కోలేపాక సాంబయ్య, బొజ్జం రవి, కోయిల క్రాంతి, గండి తిరుపతి, ముదురు కొల్లి తరుణ్, కొమర్రాజు భాస్కర్, పున్నం సాయి, మేకల శివ, చిలువేరు విష్ణు, పున్నం ప్రవీణ్ తది తరులు పాల్గొన్నారు.






# పంటల బీమా పథకాన్ని వర్తింపజేయాలి

## పంట నష్టపరిహారాన్ని రూ 50 వేలు చెల్లించాలి

## బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్

**చిట్యాల, నవంబర్ 9 ప్రభాతవార్త :**



తీవ్ర వర్షాలతో పంటలు నష్టపోయిన రైతాంగానికి బ్యాంకుల ద్వారా పంటల బీమా పథకాన్ని ప్రభుత్వం వర్తింపజేయాలని, పంటలు కోల్పోయిన రైతులకు ఎకరాకు రూ 50 వేల నష్టపరిహారాన్ని అందించే ఆదుకోవాలని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ రైతులు బ్యాంకుల ద్వారా పొందిన పంట రుణాల సందర్భంలో రైతులు ఉత్పత్తి చేసిన పంటలకు ఇన్సూరెన్స్ చెల్లించినట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా కొన్ని వేల మంది రైతుల నుండి బ్యాంకులు ఇన్సూరెన్స్ పేరుతో డబ్బులు కట్ చేసినట్లు చెప్పారు. అయితే ఇటీవల జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు పత్తి, వరి, మొక్కజొన్న పంటలు తీవ్రంగా నష్టపోయాయని తెలిపారు. పంట నష్టపరిహారాన్ని అంచా అంచనా వేయాలని రాష్ట్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ మండలంలో నేటికీ వ్యవసాయ అధికారులు కనిపించకుండా పోయారని ఆరోపించారు. రైతుల వద్ద నుండి వివిధ బ్యాంకులు తీసుకున్న ఇన్సూరెన్స్ పాలసీ ల ప్రకారం పంటలను సర్వే చేసి రైతాంగానికి పంటల బీమా పథకాన్ని వర్తింపచేసి ఆదుకోవాలని రవీందర్ డిమాండ్ చేశారు. ఇన్సూరెన్స్ డబ్బులు తీసుకున్న రైతులకు పరిహారం చెల్లించకపోవడం విచారకరమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చెల్లించిన బ్యాంకులు,తెలంగాణ రాష్ట్రంలో బీమా పథకాలను అమలు చేయకపోవడం పట్ల తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలను కంటి తుడుపు చర్యగా తీసుకోకుండా, రైతందానికి నష్టపరిహారంతో పాటు, పంటల బీమా సొమ్మును అందించి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# చెంచుపల్లిలోఎమ్మెల్యే గండ్ర సత్తన్న బర్త్డే వేడుకలు

## సత్తన్న వీరాభిమాని మొట్టే కిరణ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిల్స్ , కిట్లు పంపిణీ.

**రేగొండ నవంబర్ 09 ప్రభాతవార్త :**



భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బర్త్డే వేడుకలను ఆదివారం ఆయన వీరాభిమాని జిల్లా కాంగ్రెస్ యువ నాయకులు, దామరంచ పల్లె గ్రామ కమిటీ అధ్యక్షులు మొట్టే కిరణ్ పటేల్ ఆధ్వర్యంలో చెంచుపల్లిలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే గండ్ర పుట్టినరోజు సందర్భంగా చెంచుపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులకు నాలుగు సైకిళ్లు, 50 బ్యాగులతో పాటు పెన్నులను కాంగ్రెస్ శ్రేణులు కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మొట్టె కిరణ్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడే ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కు నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు ఉండాలని అన్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావ్ ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు పుల్లూరి బాబురావు, జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గూటోజు కిష్టయ్య, ఉమ్మడి రేగొండ మండల పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య, సూధన బొయిన ఓం ప్రకాష్, మటక సంతోష్, పాత పెల్లి సంతోష్, పిఎసిఎస్ డైరెక్టర్ బొట్ల మధుసూదన్, బండారి రవి,చిగురు మామిడి కుమారస్వామి, బోయిని కుమార్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పింక్ డైరీలో రాసిపెట్టుకుంటాం


**-అధికారంలోకి వచ్చాక ఎవరిని వదలం**

**-మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్**



బయ్యారం,నవంబర్9,ప్రభాతవార్త: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం, వారిని ఇబ్బందులకు గురిచేయడం చేస్తున్నారని ఎవరెవరిని ఏం చేస్తున్నారో అన్నింటిని పింక్ డైరీలో రాసిపెట్టుకుంటామని ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక అందరి లెక్కలు తెలుస్తామని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బానోత్ హరిప్రియనాయక్ అన్నారు. బయ్యారం మండలపార్టీ అధ్యక్షుడు తాతా గణేష్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని గౌరారం గ్రామంలో 65కుటుంబాలు బిఆర్ఎస్లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే వాటిటి తుంగలో తొక్కారన్నారు. మండలంలో సొంత పార్టీ నాయకులపై దాడులు జరిగితేనే ఎమ్మెల్యే స్పందించలేని స్థితిలో ఉన్నారని, కాంగ్రెస్ అంటేనే రౌడీల పార్టీ అని ఆరోపించారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసిన రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని, కాంగ్రెస్ పాలనలో గ్రామపాలన కుంటుపడిందని, కనీస మౌలిక వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మండలంలో ప్రశ్నిస్తే దాడులు చేయడం పరిపాటిగా మారిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిచైర్పర్సన్ ఆంగోతు బిందు, గంగుల సత్యనారాయణ, మురళీకృష్ణ, లక్ష్మణ్నాయక్, రావూరి శరత్, భద్రయ్య, వెంకన్న, శ్రీను, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## నేడు సీతంపేటలో అభయాంజనేయస్వామి విగ్రహం



గార్ల,నవంబర్9,ప్రభాతవార్త: మండల పరిధిలోని సీతంపేటలో నేడు సన్నాయి మేళతాళాల, వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ అంగరంగ వైభవంగా అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట ఉన్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విగ్రహదాత ఊరుకొండ శ్రీనివాసరావు-విజయ దంపతులు కోరారు. ఉదయం నిత్యహోమం, పరివార ప్రాయశ్చితశాంతి, ప్రాణప్రతిష్ట హోమాలు, మహా పూర్ణాహుతి యంత్ర ప్రతిష్ట, గర్తన్యాసం, రత్నన్యాసం నిర్వహించి ఉదయం 10:18గంటలకు వేదపండితులు తిరునగిరి యాదగిరిస్వామి, యాగ్నిక బృందం రామాయణం అచ్యుతాచార్యులు వేద మంత్రోచ్ఛరణల నడుమ శ్రీఅభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట, కళాన్యాసం, కుంభాభిషేకం, దిష్టకుంభం, ప్రథమపూజ, నివేదన నీరాజనం, యాజమాన ఆశీర్వచనం, రుత్విక్ సన్మానాలతో పరిసమాప్తి. అనంతరం గ్రామంలో మహాఅన్నదానం నిర్వహించడం జరుగుతుంది. ప్రతి ఒక్కరు పాల్గొని దేవుని కృపకు పాత్రులు కావాలని కోరారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం

**-లబ్ధిదారులకు సహాయనిధి చెక్కుల పంపిణీ**

**-కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు**

చిన్నగూడూరు,నవంబర్9,ప్రభాతవార్త:



పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆపద సమయంలో వైద్య ఖర్చులకు అందజేసే సీఎం సహాయనిధి వరంలాంటిదని చిన్నగూడూరు కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు అన్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు ఆదివారం లబ్ధిదారులు షేక్ భాషాకు అరవైవేలు, నరిగే వెంకన్నకు ఇరవైరెండు వేల చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంతో పోల్చుకుంటే ఎన్నడు లేని విధంగా డోర్నకల్ నియోజకవర్గంలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే రామచంద్రునాయక్ ఇప్పటికే అనేకమంది పేద,మధ్యతరగతి లబ్ధిదారులకు సహాయనిధి చెక్కులను అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల శ్రీనివాస్, జయ్యారం గ్రామపార్టీ అధ్యక్షుడు పరమేష్, రమేష్, శ్రీనివాస్, రమేష్, వెంకటనారాయణ, దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

చిన్నగూడూరు,నవంబర్9,ప్రభాతవార్త: చిన్నగూడూరు మండలకేంద్రానికి చెందిన మన్నే జ్యోతి-ఉప్పలయ్య దంపతుల కుమారుడు ప్రమోద్చంద్ర-సింధుజల వివాహం ఆదివారం జరుగగా డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మండలపార్టీ అధ్యక్షుడు రాంసింగ్, మంగపతిరావు, దారాసింగ్, చెన్నయ్య, ఉప్పలయ్య, గౌరీశంకర్, శ్రీను, నాగరాజు తదితరులు ఉన్నారు.



## ఘనంగా న్యాయసేవల దినోత్సవం

మహబూబాబాద్ టౌన్,నవంబర్9,ప్రభాతవార్త:



న్యాయసేవల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్, ఎన్టిఆర్ స్టేడియంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సులో జిల్లా న్యాయసేవాధికార సంస్థకు చెందిన పారాలీగల్ వాలంటీర్లు, కమ్యూనిటి మీడియేషన్ వాలంటీర్లు ప్రత్యేక న్యాయచైతన్య సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు రవీంద్రగుప్తా, యాసాడి చెన్నమల్లారెడ్డి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ దాసరి నాగేశ్వరరావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొంపెల్లి వెంకటయ్యలు అవగాహన కల్పించారు. ఈ నెల 15న రాష్ట్రవ్యాప్తంగా జరుగనున్న లోక్అదాలత్లో పెండింగ్ కేసులను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మోహన్, శ్రీనివాస్గౌడ్, బూరుగు శ్రీనివాస్, శ్రీనివాస్, ప్రభాకర్రెడ్డి, వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు మల్లన్న, వాసుదేవ్, చంద్రయ్య, శ్రీనివాస్, వెంకటరెడ్డి, రాము, పారాలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రతిఘటన పోరాటాలను ముందుకు తీసుకెల్దాం

మహబూబాబాద్ టౌన్,నవంబర్9,ప్రభాతవార్త: చంద్రపుల్లారెడ్డి రూపొందించిన ప్రతిఘటన పోరాటాలను ముందుకు తీసుకెళ్దామని, అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దామని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి సనప పొమ్మయ్య అన్నారు. చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం జిల్లా కార్యాలయంలో బండపల్లి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్ర పుల్లారెడ్డి రూపొందించిన ప్రతిఘటన పోరాట పంథా వెలుగులో విప్లవకారుల నాయకత్వంలో పదిలక్షల ఎకరాలకు పైగా పోడుభూములు కొట్టించి పంచిపెట్టిన చరిత్ర విప్లవకారులదని అన్నారు. ఈ పోరాటం సమయంలో అనేకమంది విప్లవ కారులు పోలీసుల నిర్బంధంలో అమరత్వం పొందారన్నారు. వారి పోరాటాలను ముందుకు తీసుకెళ్లినప్పుడే అమరవీరులకు నిజమైన నివాళి అర్పించినవారం అవుతామని అన్నారు. ఎస్.కె మధార్, భాస్కర్రెడ్డి, పిపోడబ్ల్యు కవిత, యాకయ్య, కోటమ్మ, సుమన్, శ్రీను, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



## డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షునిగా సురేష్

గార్ల,నవంబర్9,ప్రభాతవార్త: డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షునిగా మండలంలోని చిన్నకిష్టాపురం గ్రామానికి చెందిన మాలోతు సురేష్ను జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధనకై పోరాడుతానని, అక్రిడిటేషన్లతో సంబంధం లేకుండా ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు.



## ఉద్యమకారులకు ఇచ్చిన హామిలను నెరవేర్చాలి

గార్ల,నవంబర్9,ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఉద్యమకారులకు ఇచ్చిన హామిలను వెంటనే నెరవేర్చాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు, మాజీ మార్కెట్ చైర్మన్ భూక్య నాగేశ్వర్రావు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం జరిగిన ఉద్యమకారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులకు ఇందిరమ్మ ఇల్లుతో పాటు ప్రభుత్వ పథకాల్లో సుముచిత స్థానం కల్పించాలన్నారు. అర్హులైన వారందరికి ప్రభుత్వ ఉద్యోగాలు, రూ. 25వేల పెన్షన్, హెల్త్కార్డులు మంజూరు చేయాలన్నారు. ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు తోటి శ్రీనుగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి వీరస్వామి, యాకుబ్పాషా, రవి పాల్గొన్నారు.



# ప్రజలకు అదునాతన వైద్య సేవలందిస్తున్న ఎన్టీఆర్ ఫౌండేషన్

### ఉచిత వైద్య శిబిరం విజయవంతం

*నేలకొండపల్లి, నవంబర్ 9 (ప్రభాతవార్త):* సిపియం పార్టీ సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని సిపియం కార్యాలయం నందు ఏర్పాటు చేసిన 35వ నెల నెలా వైద్య శిబిరం విజయవంతమైంది. వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు ఎన్టీఆర్ ఫౌండేషన్ అధునాతన వైద్య సేవలను అందించింది. ఈ వైద్య శిబిరంలో 144 మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో షుగర్, బీపీతో పాటు మూత్రపిండాల వ్యాధులు, మూర్ఛ వ్యాధులు పక్షవాతంతో పాటు ఇతర సాధారణ జబ్బులకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. జయశ్రీ కంటి హాస్పిటల్ ఖమ్మం వారిచే 39 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్, గ్యాస్ట్రిక్ వ్యాధులకు నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకే అందించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ వైద్య శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారని అందువలన ప్రజలకు అందుబాటులో మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ శిబిరంలో కోదాడకు చెందిన ఎంబీబీఎస్ సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్ డాక్టర్ ఏటుకూరి రామారావు, ఎంబీబీఎస్ ఎండీ (జనరల్ ఫిజీషియన్ ) డాక్టర్ రంజిత్ రావెళ్ళ, ఎంబిబిఎస్ డిఎన్బి చెవి ముక్కు గొంతు వైద్యనిపుణులు డాక్టర్ గుడిపూడి రాజేష్ , ఎంబీబీఎస్ ఎంఎస్ ఆప్తమాలజీ (నేత్ర వైద్య నిపుణులు) డాక్టర్ అడపా జయశ్రీ రోగులకు వైద్య సేవలను అందించారు. ఈ వైద్య శిబిరంలో వసుంధర ఒకేషనల్ కాలేజ్ కన్వీనర్ ఈగ అనిల్ కుమార్, గ్రామీణ వైద్యులు బందారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, తానీషా వైద్య సహకారం అందించారు. వైద్య సేవలు అందించిన వారందరికీ ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు కృతజ్ఞతలు తెలిపారు. వైద్య శిబిరానికి వచ్చిన వారికి మాటూరి శేషగిరిరావు, సుగుణ దంపతుల కుమారుడు సుబ్రహ్మణ్యం అల్పాహార వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కే.వి రామిరెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, ట్రస్ట్ సభ్యులు పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, షేక్ .జమాల్ పాషా, దండా సూర్యనారాయణ, వాలంటీర్ లుమంకెనపల్లి నరసింహారావు, వల్లంచెట్ల భాస్కరరావు, కొత్త సోమశేఖర్ , దండా సైదారావు, షేక్.అబ్దుల్ నబీ, అబ్దుల్ రహీం, సామాల మల్లికార్జునరావు, వసుంధర ఒకేషనల్ కాలేజ్ విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం : ఏఈ నరేందర్ రెడ్డి.

*తిరుమలాయపాలెం, నవంబర్ 09 (ప్రభాత వార్త)* మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో నేడు 33/11కేవి పాతర్లపాడు ఉపకేంద్రము నందు 11కేవి పాతర్లపాడు ఇండస్ట్రియల్ లైన్ కింద ఉన్న చెట్లను తొలగించి మరమ్మత్తులు చేపడుతున్నామని ఏఈ నరేందర్ రెడ్డి తెలిపారు. కావున ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పాతర్లపాడు ఇండస్ట్రియల్ ఫీడర్ మొత్తం విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందని,సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలి

### టి.యు.సి.ఐ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎల్ పద్మ పిలుపు

*నేలకొండపల్లి,నవంబర్ 9 (ప్రభాతవార్త):* కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని టి.యు.సి.ఐ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎల్ పద్మ పిలుపు నిచ్చారు. ఆదివారం నేలకొండపల్లి లోని అమరవీరుల ప్రాంగణం నందుటి.యు.సి.ఐ ఆధ్వర్యంలో జిల్లా రాజకీయ శిక్షణా తరగతులు జరిగాయి. ఈ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరైన టి.యు.సి.ఐ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎల్ పద్మ మాట్లాడుతూ సంపద సృష్టిస్తున్న కార్మికుల బతుకులు భారమైపోతున్నా యని చెప్పారు. సంపదను సృష్టిస్తున్నది కార్మికులు అయితే ఆసంపదను కార్పొరేట్ లకు పాలకులు దోచిపెడుతున్నారని ఆమె ఆరోపించారు. పాలకుల అసమర్థ విధానాల కారణంగా ప్రజలను పేదరికం లోకి ఆమె అన్నారు. పెట్టుబడి దారుల ప్రయోజనం కోసం వారి వ్యాపార సామ్రాజ్య విస్తరణ కోసం ప్రజలను, ప్రపంచం మార్కెట్లను దోపిడీ చేసేందుకు సామ్రాజ్యవాదులు, పాలకవర్గాలు కలిసి ప్రయత్నాలు చేస్తున్నారని ఆమె విమర్శించారు. కార్మికులకు ఉన్న హక్కులను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికులను, ఫ్యాక్టరీ యజమానులు దోపిడీ చేసుకునేందుకు రాజ మార్గాన్ని ఏర్పాటు చేశారని ఆమె విమర్శించారు. కార్మికుల హక్కులు, చట్టాలు రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని దీనిపై పెద్ద ఎత్తున కార్మిక వర్గాలు ఐక్యంగా సంఘటనగా ఏర్పడి కార్మిక ఉద్యమాలు ముందుకు తీసుకెళ్లాలని ఆమె కోరారు. నిర్మాణం పని విధానం అనే అంశం పై టి.యు. సి.ఐ జిల్లా కార్యదర్శి జి రామయ్య మాట్లాడుతూ కార్మికుల మధ్య కుల మత, ప్రాంతీయ, సాంస్కృతిక అసమానతలు పనిచేస్తున్నాయని వాటిని వదిలేసుకుని ఏకశిలా సదృశ్యంగా మారి దోపిడీ వర్గాన్ని ఓడించి కార్మిక వర్గ రాజ్యాంగం స్థాపించేందుకు ఉద్యమించాలని ఆయన చెప్పారు. ఈ శిక్షణా తరగతులకు అధ్యక్ష వర్గంగా సంఘం అధ్యక్షుడు కే.వెంకన్న, పి.రాందాస్ వ్యవహరించగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్‌పాలేరు డివిజన్ కార్యదర్శి బండెల వెంకయ్య ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఈ తరగతులలో అమరవీరులకు సంతాప పాటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు సివై పుల్లయ్య, కే.శ్రీనివాస్, డి.శ్రీను, ఆవుల అశోక్, లాల్మియా, పుల్లారావు, శరత్ ,పేరబోయిన వెంకన్న, పుల్లన్న, ఉపేందర్, లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.






## బచ్చోడు గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి.!

### అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో నిరసన

*తిరుమలాయపాలెం, నవంబర్ 09(ప్రభాత వార్త)* మండలంలోని బచ్చోడు గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రమును తక్షణమే ఏర్పాటు చేయాలని ఆదివారం బచ్చోడు గ్రామంలో అఖిలపక్షాల నాయకుల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బచ్చోడు గ్రామంలో తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి గోనె సంచుల లారీలు అందుబాటులో ఉంచాలన్నారు. గత నెలలో కురిసిన వర్షాలకు గ్రామంలో వరి ధాన్యం తడిసి ముద్దయినట్లు చెప్పారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని, తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెడుతున్న రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల యాదగిరి, గ్రామ నాయకులు అంగిరేకుల రమణారావు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల అధ్యక్షుడు, గొర్రెపాటి రమేష్, నాయకులు వీరస్వామి, మాస్ లైన్ ప్రజాపంద నాయకులు తిమ్మిడి హనుమంతరావు, గుండమల్ల ఉపేందర్, ఎన్నబోయిన శ్రీను, అనంత చారి, అంతయ్య, వీరయ్య పాల్గొన్నారు.



# వాగ్దానాన్ని విస్మరించిన ఖమ్మం జిల్లా మంత్రులు.

### బచ్చోడు గ్రామాన్ని వెంటనే మండల కేంద్రంగా ప్రకటించాలి.!

### మండల సాధన కమిటీ డిమాండ్.

*తిరుమలాయపాలెం, నవంబర్ 09(ప్రభాత వార్త)* గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో బచ్చోడు గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటిస్తానని ఎన్నిక ప్రచారానికి వచ్చిన ప్రస్తుత రాష్ట్ర రెవెన్యూ మంత్రి,ఉప ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని విస్మరించారని, బచ్చోడు గ్రామాన్ని వెంటనే మండల కేంద్రంగా ప్రకటించాలని మండల సాధన కమిటీ డిమాండ్ చేశారు. 2021 లో ప్రజాస్వామ్య పరిరక్షణ పేరుతో కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ లీడర్ ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 2023 నవంబర్ 09న కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ అభ్యర్థిగా ప్రచారంలో భాగంగా బచ్చోడు గ్రామంకు వచ్చిన సందర్భంగా,బచ్చోడు గ్రామాన్ని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపు బచ్చోడు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీని అమలు చేయకుండా విస్మరించారని, కనుక వెంటన బచ్చోడు గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఆదివారం బచ్చోడు మండల సాధన కమిటీ ఆధ్వర్యంలో బచ్చోడు గ్రామ బస్టాండ్ సెంటర్ అమరజీవి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, ప్రజాపంద పార్టీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా, బిఆర్ఎస్ బచ్చోడు గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల యాదగిరి మాట్లాడుతూ, తిరుమలాయపాలెం మండలానికి 40 గ్రామాలు ఉన్నందున 25 గ్రామ పంచాయతీలను విభజించి, మండలానికి ప్రధాన సెంటర్ గా అనుకూలంగా ఉన్న బచ్చోడు గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారని, మంత్రులు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయకుండా మరిచారని, ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, లేనియెడల రానున్న రోజుల్లో పాదయాత్రలు,నిరాహార దీక్షలు చేపడతామని వారు డిమాండ్ చేశారు. ఉప ముఖ్యమంత్రి, మంత్రి ఇచ్చిన హామీ నేటికీ రెండు సంవత్సరాలు పూర్తవుతున్నదని యాదగిరి తెలిపారు.సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, మంత్రులు కానీ. కాంగ్రెస్ పార్టీ కానీ సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని, బచ్చోడు గ్రామం మండలం అయితే 25 గ్రామాలకు పరిపాలన సౌలభ్యానికి సెంటర్గా ఉంటుందని, అలాంటి బచ్చోడు గ్రామాన్ని మండలం చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, గొర్రెపాటి వీరస్వామి,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు తిమ్మిడి హనుమంతరావు, బిఆర్ఎస్ బచ్చోడు గ్రామ నాయకులు,అంగిరేకుల రమణారావు, వెన్న బోయిన శ్రీనివాసరావు, వెంకటరమణ,గొర్రెపాటి వీరయ్య, సిపిఎం గ్రామ కార్యదర్శి గుండమల్ల ఉపేందర్, తాటికొండ ధర్మాచారి, కొత్తపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.






# పేద ప్రజల హక్కులకై పోరాడిన వీరులు

## స్థూపావిష్కరణ సభలో ఆరెల్లి కృష్ణ

*గూడూరు, నవంబర్ 9, ప్రభాతవార్త*

సమాజంలోని దోపిడి వ్యవస్థను కూల్చి నూతన సమసమాజ నిర్మాణం కోసం, పీడిత తాడిత ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడి నేల తల్లి ఒడిలో తమ రక్తం చిందించి అమరులైన వారిని స్మరించుకునే లక్ష్యంతో అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఆరెల్లి కృష్ణ అన్నారు. మచ్చర్ల బస్టాండ్ సెంటర్లో పునర్నిర్మించిన రాసూరి యాకన్న స్థూపావిష్కరణ సందర్భంగా ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థూపావిష్కరణ సందర్భంగా తొలుత మచ్చర్ల శివారు పాటిమీదిగుంపు నుండి బస్టాండ్ మేన్‌రోడ్డు వరకు అరుణోదయ కళాకారుల డప్పు నృత్యాలతో ర్యాలీ నిర్వహించారు. స్థూపం వద్ద జెండా ఎగురవేసి అమరవీరులకు నివాళులర్పించిన అనంతరం కృష్ణ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో భూమి లేని నిరుపేదలకు పోడు భూములు పంచి వాటికి హక్కు పత్రాలు సాధించే వరకు పోరాడడం జరిగిందన్నారు. పార్టీ సాధారణ స్థాయి నుండి కేంద్ర స్థాయి వరకు అమరులైన వారి త్యాగాలను గుర్తు చేసుకోవాల్సిన సమయమిదన్నారు. భారత విప్లవోద్యమంలో రాజ్యం జరిపిన భూటకపు ఎన్‌కౌంటర్లలో అనేక మంది విప్లవకారులు నేలకొరిగారని అందులో ప్రతిఘటన పోరాట నిర్మాత చంద్ర పుల్లారెడ్డి మొదలు అనేకమంది విప్లవోద్యమ ఆణిముత్యాలను కోల్పోవడం జరిగిందన్నారు. విప్లవోద్యమాన్ని ఎంత అణగదొక్కాలని ప్రయత్నించినా, జైళ్లల్లో నిర్బంధించినా చలించకుండా పీడిత వర్గాన్ని ఏకం చేయడం కోసం సవాళ్లను ఎదుర్కొంటూ నిలబడుతూనే ఉందన్నారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తున్నాయన్నారు. మాటల సర్కార్లుగా మారిపోతున్నాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు అమరుల స్ఫూర్తితో ప్రతిఘటన పోరాటాలకు మరింత పదను పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆలకుంట సాయన్న, జీవన్, రామచంద్రు, భిక్షపతి, సాంబరాజు, కొండన్న, నరేష్, అనిల్, నారాయణ, జనార్ధన్, లాలు, వీరన్న, పడిగె శ్రీను, జోగ రణధీర్, ఆరుణోదయ రాష్ట్ర నాయకుడు గుండె శ్రీను పాల్గొన్నారు.




# ఐటిడిఎ స్పెషల్ డిఎస్సీ ఏర్పాటు చేయాలి

*గూడూరు, నవంబర్ 9, ప్రభాతవార్త*

ఐటిడిఎ స్పెషల్ డిఎస్సీని ఏర్పాటు చేసి నిరుద్యోగ ఆదివాసీ విద్యావంతులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ (ఎటిఎ) జిల్లా అధ్యక్షుడు పెనుక ప్రభాకర్ విజ్ఞప్తి చేసారు.



ఎటిఎ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం గూడూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురంభీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం సంఘం జెండాను ఎగురవేసారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ట్రైబల్ అడ్వైజరీ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి జిఓనం 3ను పునరుద్ధరించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. గిరిజన సంక్షేమశాఖలో బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలని, భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల అప్‌గ్రేడేషన్ సాధించాలనే నినాదంతో ఈనెల 16న ఆసిఫాబాద్ జిల్లా జోడిఘాట్ ప్రాంతంలో నిర్వహిస్తున్న ఎటిఎ రాష్ట్ర మహాసభలకు ఆదివాసీ ఉపాధ్యాయులు పెద్దెత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎటిఎ మండల అధ్యక్షుడు ముయ్యబోయిన వెంకన్నతో పాటు మేడ వెంకన్న, రేగ సాంబయ్య, దారం వెంకటేశ్వర్లు, ఊకె లక్మయ్య, ముయ్యబోయిన పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

# వృద్ధుడు అదృశ్యం

*గూడూరు, నవంబర్ 9, ప్రభాతవార్త*

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన దారావత్ పూల్య (75) అనే వృద్ధుడు మూడు మాసాల నుండి కనిపించకుండా పోయినట్లు అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. ఇంటి నుండి అదృశ్యమై అతని ఆచూకి కోసం చాల ప్రాంతాల్లో ప్రయత్నించినప్పటికీ దొరకకపోవడంతో పూల్య కుమారుడు రవీందర్ ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# ప్రభాత సుమాలు గ్రంథం ఆవిష్కరణ

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 9 (ప్రభాతవార్త):*

ప్రముఖ రచయిత సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు రచించిన ప్రభాత సుమాలు గ్రంథంను సినీ గేయ రచయిత నంది అవార్డ్ గ్రహీత సాదనాల వెంకటస్వామి నాయుడు ఆవిష్కరించారు. ఖమ్మం లోని కావిరాజుగూడెం జయవిలాసిని గార్డెన్ లో వికాసవేదిక ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సాహితీ వనభోజన కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి గాజుల భారతీ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన పుస్తకావిష్కరణ సభలో విశిష్ట అతిథి గా విచ్చేసిన సాదనాల మాట్లాడుతూ సమాజాన్ని నిర్దేశం చేసేది సాహిత్యమేనని మంచి సాహిత్యం ఎన్నో తరాలు నిలిచి పోతుందని అన్నారు. ప్రముఖ కవి నామవరం కాంతేశ్వర రావు పుస్తక సమీక్ష నిర్వహించారు.



# గౌడ సంఘం వన సమారాధన

*దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 9 ప్రభాత వార్త :*

మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో కౌండిన్య గౌడ సంఘ ఆధ్వర్యంలో వన సమారాధన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అశ్వరావుపేట, సత్తుపల్లి, పెనుబల్లి తదితర



ప్రాంతాల నుండి గౌడ బంధువులు హాజరయ్యారు. పిల్లలకు, మహిళలకు, ఆటల పోటీలు, సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో వనభోజన కార్యక్రమాన్ని జరుపుకున్నారు. కార్యక్రమ అనంతరం దమ్మపేట గౌడ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా కందిమల్ల సర్వేశ్వరరావు , ఉప సర్పంచ్ యార్లగడ్డ బాబు, ప్రధాన కార్యదర్శి బుల్లకొండ ప్రభాకర్, సహాయ కార్యదర్శి కందుల సుబ్బారావు, కార్యనిర్వాహక సభ్యులు పెద్ద గౌండ్ల నరసింహారావు, వంగాల నాగేశ్వరరావు, చిలక బత్తుల సత్యనారాయణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాగుపల్లి గ్రామంలో గౌడ్ సంఘం స్థల సేకరణకు దమ్మపేట మాజీ ఎంపీపీ కీర్తిశేషులు పానుగంటి సత్యం జ్ఞాపకార్థం వారి కుమారుడు లక్ష్మణ్ గౌడ్, పదివేల రూపాయలు విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో గౌడ యార్లగడ్డ ఈశ్వరరావు, కందిమల్ల కృష్ణారావు, చల్లారి వెంకటేశ్వరరావు, చింతలపాటి వెంకటేశ్వరరావు, జుజ్జూరి వెంకటేశ్వరరావు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ నూతన కమిటీ ఎన్నిక

*కేసముద్రం, నవంబర్ 9, ప్రభాతవా*

విలేజ్ కేసముద్రం కు చెందిన శ్రీ వినాయక యూత్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక ఆదివారం జరిగింది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నూతన కమిటీని ఎన్నుకుంటున్న క్రమంలో నిర్వహించిన కార్యవర్గ ఎన్నికల్లో అధ్యక్షునిగా నారబోయిన రమేష్, ప్రధాన కార్యదర్శిగా మేకల



సురేష్,గౌరవ అధ్యక్షులుగా చింతనూరి సతీష్, ఉపాధ్యక్షులుగా దొనికల రాజు, కోశాధికారిగా వెన్ను భిక్షపతి,గౌరవ సలహాదారులుగా కీర్తి రజిని,ఎస్.కె రహమాన్, కార్యవర్గ సభ్యులుగా ఎండి యాకూబ్ పాషా, ఎండి అయూబ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధికి పూర్తిస్థాయిలో తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల కుమార్,జవ్వాజి భిక్షపతి,మేకల వెంకన్న, సముద్రాల మల్లయ్య, సుదగాని సతీష్,ఎండి మహమ్మద్,బోడ వీరన్న, ఎండి గుంశావలి, అమీర్,సాదిక్, ధనమ్మ పాల్గొన్నారు.

# వార్షికోత్సవ వేడుకలో భక్తుల సందడి

*గూడూరు, నవంబర్ 9, ప్రభాతవార్త*

గూడూరులోని షిరిడి సాయిబాబా మందిర వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ మందిరం నిర్మించి పదిహేను సంవత్సరాలు పూర్తి చేసుకొని పదహారవ సంవత్సరంలోకి అడుగిడుతున్న క్రమంలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలో భక్తులు పెద్దెత్తున పాల్గొని సందడి చేసారు. వార్షికోత్సవం సందర్భంగా ఆలయ అర్చకుడు ఆశిష్‌పాండే, పూర్వ అర్చకుడు వేణుగోపాలస్వామిలు సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా నిర్దేశించిన ప్రకారం మందిరానికి చేరుకున్న భక్తులు సాయిబాబా విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ వేడుక మూడు గంటలపాటు కొనసాగగా అనంతరం బాబా విగ్రహాన్ని తెర చాటున నూతన వస్త్రాలు, పూలమాలలతో అలంకరించిన అర్చకులు భక్తులకు సాయినాథుని విశిష్ట దర్శనం కల్పించారు. అనంతరం భక్తులు సామూహికంగా మధ్యాహ్నహారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలను అందించిన అనంతరం మందిర ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలో కమిటి ప్రతినిధులతో పాటు పలువురు పాల్గొన్నారు.



# కోటగుళ్ళ సందర్శన కొత్త అనుభూతిని మిగిల్చింది

**-రాతి నిర్మాణాలు అద్భుతం.. శిల్ప సంపద ఎంతో ఆకట్టుకుంది**

**-సివిల్ సర్వీసెస్ శిక్షణ అధికారుల బృందం కోటగుళ్ల సందర్శన**

**-స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహణ**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



కాకతీయులు నిర్మించిన కోటగుళ్ళ సందర్శన కొత్త అనుభూతిని మిగిల్చిందనిసివిల్ సర్వీసెస్ శిక్షణ అధికారులు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం సివిల్ సర్వీసెస్ శిక్షణ అధికారుల బృందం 12 మంది అనురాగ్ రంజన్, వటాస్‌రాజ్, కృష్ణ ఝావిపశయన, తన్వర్‌కృష్ణ, సివిశేష్ సింగ్, తుషార్ సింగ్, ఆదిత్య సింగ్, మయాంక్ ఖండేల్వాల్, మణిమాల ఎన్‌విశాల్, సింగ్‌పవార్ అక్షయ్, విలాస్‌రితికా రాత్‌లు కోటగుళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు



జూలపల్లి నాగరాజు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో సాంప్రదాయబద్ధంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ విశిష్టతను తాళ్లపల్లి యాదగిరి గౌడ్ వివరించారు. ఆలయ చరిత్రను తెలుసుకొన్న అధికారుల బృందం సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం సివిల్ సర్వీసెస్ శిక్షణ అధికారులు మాట్లాడుతూ..కోటగుళ్లను సందర్శించడం చాలా ఆనందంగా ఉందని, ఇక్కడి ఆలయాలు తమను ఎంతో ఆకట్టుకుందని తెలిపారు. రాతి కట్టడాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయన్నారు. సుమారు గంటపాటు ఆలయ ప్రాంగణంలోనే గడిపి ఫోటోలు, వీడియోలు చిత్రీకరించుకున్నారు. వారి వెంట గణపురం ఎస్ఐ రేఖ అశోక్, మహాముత్తారం డీటీ సందీప్, గణపురం ఆర్ఐ చెక్క దేవేందర్, గుడాల తిరుపతి, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారికి దర్శించుకున్న ఆదిలాబాద్ జడ్జి

మహదేవపూర్, నవంబర్ 9, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి ఆలయాన్ని ఆదిలాబాద్ జిల్లా జడ్జి కె.ప్రభాకర్ రావు ఆదివారం కుటుంబ సమేతంగా సందర్శించారు. ముందుగా ఆలయ అర్చకులు వారికి మర్యాదపూర్వ స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేకం పూజలు నిర్వహించారు. శ్రీ శుభానందదేవి పార్వతి అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు చేశారు. వారికి ఆలయ అర్చకులు స్వామివారి శేష వస్త్రములతో సన్మానించడంతో పాటు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.




# నూతన జీపీలకు రేషన్ పరేషాన్

**- ఉచిత బియ్యానికి రవాణా ఖర్చుభారం**

**- బియ్యంకోసం తప్పని కిలోమీటర్ల దూరం ప్రయాణం**

**- కొత్తషాపులు ఏర్పాటుచేయని ప్రభుత్వం**

**బచ్చన్నపేట, నవంబరు 9 ప్రభాతవార్త :**

ప్రజాపంపిణీ వ్యవస్థలో నిత్యావసర సరుకులు ప్రజలకు పంపిణీచేసే రేషన్ షాపులు కొత్త గ్రామపంచాయతీల్లో లేకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలకు ప్రభుత్వపాలన, సేవలను చేరువచేయడం, పథకాల అమలును మరింత సులభతరం చేసేందుకు ఏర్పాటు చేసిన నూతన గ్రామపంచాయతీల అసలు ఉద్దేశం నెరవేరడంలేదు. కొత్త గ్రామంలో రేషన్‌షాపు ఏర్పాటు చేయకపోవడంతో ఉమ్మడి గ్రామపంచాయతీలోని పాత రేషన్‌దుకాణాలకు ప్రతీనెలవెళ్లి బియ్యం తెచ్చుకునేందుకు లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉండగా 500రేషన్‌కార్డులకు ఒక రేషన్‌షాపు చొప్పున ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకొని చాలా సంవత్సరాలు గడుస్తోంది. 2018 డిసెంబర్‌లో నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయగా 2019, ఫిబ్రవరిలో కొత్త జీపీల్లో పరిపాలన ప్రారంభమైంది. నేటికి నూతన గ్రామపంచాయతీల్లో రేషన్‌షాపులను కొత్తగా మంజూరు చేయలేదు. నూతన



గ్రామపంచాయతీల్లో కొత్త రేషన్‌షాపులను ఏర్పాటు చేస్తామని కేవలం హామీలిచ్చి ప్రభుత్వం అమలు చేయడంలేదనే ఆరోపణలు లబ్దిదారుల నుంచి వస్తోంది.

**- జాడలేని కొత్తషాపులు..:**

గత బిఆర్‌ఎస్ రాష్ట్ర ప్రభుత్వం తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిన అనంతరం కొత్త జీపీల ఆధారంగా నూతన రేషన్‌షాపులు నెలకొల్పేందుకు సన్నాహాలు చేసినప్పటికీ కార్యరూపం దాల్చలేదు. ఇప్పటి ప్రభుత్వానికి సోయేలేదు. ఉమ్మడి గ్రామపంచాయతీల పరిధిలోని ఆవాసప్రాంతాల నుంచి దూరంగా ఉన్న రేషన్‌షాపులకు వచ్చి ప్రతీనెల సరుకులు తీసుకువెళ్లడానికి లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 3నుంచి 5కిలోమీటర్లమేర దూరం ఉన్న షాపులకు వెళ్లి ప్రతీనెల బియ్యం మొసుకొనస్తూ వ్యయప్రసాయాలకు గురవుతున్నారు. ఈ మేరకు ప్రతీ 500రేషన్‌కార్డులకు ఒక రేషన్‌షాపు చొప్పున ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఆ తర్వాత విస్మరించిందని ఆరోపణలు వస్తున్నాయి. కొత్త రేషన్‌షాపుల ఏర్పాటు కోసం గ్రామపంచాయతీల నుంచి విజ్ఞప్తులు వస్తున్నప్పటికీ గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా నూతన గ్రామపంచాయతీల్లో ప్రతీ గ్రామానికి ఒక రేషన్‌షాపు చొప్పున ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**- కొత్త జీపీ ఏర్పాటైనా ప్రయోజనం శూన్యం : (చింతల శ్రీనివాస్, నూతన గ్రామపంచాయతి గ్రామస్థుడు)**

కొత్తగా మా గ్రామపంచాయతీ ఏర్పాటైనప్పటికీ రేషన్‌బియ్యం కోసం పక్కఊరు వెళ్లాల్సి వస్తోంది. ఎన్నోసార్లు అధికారులకు విజ్ఞప్తులు చేసినప్పటికీ కొత్త రేషన్‌షాపు ఏర్పాటు చేయడంలేదు.

**- విజ్ఞప్తులు వస్తే ప్రతిపాదనలు పంపిస్తాం..:రామనుజాచారి (తహసీల్దార్,బచ్చన్నపేట)**

కొత్త రేషన్‌షాపు ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీల నుంచి తీర్మానంచేసి విజ్ఞప్తులు ఇస్తే ప్రభుత్వానికి నివేదిక పంపిస్తాం. తదుపరి ప్రభుత్వ ఆదేశాల మేరకు కొత్తషాపులను ఏర్పాటు ప్రక్రియను చేపడుతాం.


# నెక్కొండ మున్సిపాలిటీ కల నెరవేరనుందా..?

**-ముఖ్యమంత్రి - ఎమ్మెల్యే సయోధ్యతో మళ్లీ కదులుతున్న మున్సిపాలిటీ ఫైలు**

ప్రభాతవార్త - నెక్కొండ:



నెక్కొండ ప్రజల ఎన్నో ఏళ్ల ఆశ నెరవేరే సమయం ఆసన్నమైందనే ఆశావహ వాతావరణం నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన 18 కొత్త మున్సిపాలిటీల జాబితాలో నెక్కొండ పేరు లేకపోవడంతో ప్రజల్లో నిరాశ నెలకొన్నా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు నర్సంపేట ఎమ్మెల్యే మాధవ రెడ్డి మధ్య సయోధ్య కుదిరిన నేపథ్యంలో, నెక్కొండ మున్సిపాలిటీ కల నిజమవుతుందనే నమ్మకం మళ్లీ బలపడింది. అభివృద్ధి దిశగా నెక్కొండ...గతంలో నెక్కొండ మున్సిపాలిటీ ఏర్పాటు ప్రతిపాదన దశలోనే నిలిచిపోయినా, ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మాధవ రెడ్డి మధ్య సత్సంబంధాలు పునరుద్ధరించడంతో మున్సిపాలిటీ ఫైలు మళ్లీ ముందుకు కదులుతోందని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి.రాష్ట్ర అభివృద్ధి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూపిస్తున్న కట్టుబాటు, ప్రజల సంక్షేమంపై ఎమ్మెల్యే మాధవ రెడ్డి చూపిస్తున్న చొరవ నెక్కొండకు కొత్త ఊపును తీసుకొచ్చాయి. రెండు నాయకుల సమన్వయంతో ఈ ప్రాంతానికి అభివృద్ధి కొత్త దిశలో సాగే అవకాశం ఉందని ప్రజలు భావిస్తున్నారు.కేసముద్రం - నెక్కొండకు సమాన అభివృద్ధి లక్ష్యం కేసముద్రం మున్సిపాలిటీగా రూపుదిద్దుకున్న తర్వాత విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాల్లో విశేష అభివృద్ధి సాధించింది. అదే మార్గంలో



నెక్కొండను
క ా ా డ ా
మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి తహతహలాడుతున్నారని వర్గాలు తెలుపుతున్నాయి. ఈ దిశగా ఎమ్మెల్యే మాధవ రెడ్డి ప్రత్యేక ఆసక్తి చూపుతూ సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తున్నారు.ప్రజల ఆశలకు సీఎం స్పందనెక్కొండ ప్రజల దీర్ఘకాల స్వప్నం నెరవేర్చే దిశగా సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకుంటారని ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి అభివృద్ధి పట్ల దృఢ సంకల్పం, ఎమ్మెల్యే మాధవ రెడ్డి కృషి కలిసివస్తే నెక్కొండకు కొత్త దశ ఆరంభమవుతుందన్న నమ్మకం బలపడుతోంది. నెక్కొండ అభివృద్ధికి నాంది పలకనుంది మున్సిపాలిటీ ఏర్పాటుమున్సిపాలిటీ ఏర్పాటుతో నెక్కొండలో మౌలిక సదుపాయాలు, రహదారులు, పారిశుధ్యం, నీటి సరఫరా వంటి రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటాయని ప్రజలు భావిస్తున్నారు. త్వరలోనే ప్రభుత్వం నుంచి అనుకూల ప్రకటన వెలువడుతుందన్న అంచనాలు ఉన్నాయి.